# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 28, అక్టోబర్ 2024 | 16 పేజీలు





## అభివృద్ధి మంత్రంతోనే సుడాలోకి మధిర సెగ్మెంట్

- ఏపీ, తెలంగాణ ఔత్సాహికుల పెట్టుబడులు ఆకర్షణే లక్ష్యం
- రియల్ ఎస్టేట్‌పై పెరగనున్న నియంత్రణ
- నామినేటెడ్ పై ఆశావహులకు డైరెక్టర్ పోస్టుల అవకాశం



## మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడమే..

# ప్రభుత్వ లక్ష్యం

- ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు
- ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులను మహిళా సంఘాల ద్వారా సరఫరా చేసేందుకు ప్రణాళిక
- ఉచిత ఆర్టీసీ ప్రయాణానికి రూ.400కోట్లు చెల్లిస్తున్న ప్రజా ప్రభుత్వం
- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :

రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళపై తాము నిలదొక్కుకోవడమే లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక, ఇందన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, అదనపు కలెక్టర్ డా.పీ.శ్రీజలతో కలిసి కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన బస్‌స్టాప్ షెల్టర్, స్త్రీ టీ స్టాల్, కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన లేడీస్ లాంజ్, ఉద్యోగుల భోజన శాఖ, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లను



ప్రారంభించారు.


2వ పేజీలో...






2లో..


## మున్నేరు వరదలు.. కాంట్రాక్టర్‌లకు..

# ముడుపుల వరాలు

- కాసుల కోసం కాకిలెక్కలకు తెగబడుతున్న వైనం
- శానిటేషన్, భోజనాలు పేరిట అడ్డగోలు బిల్లులు
- ఆ కాంట్రాక్టర్‌లకే పనులన్ని కేటాయింపులు
- ఒకే కాంట్రాక్టర్ రూ.కోటి వరకు వసూలు..?
- ముందుకు ఏ కాంట్రాక్టర్ రాలేదనే వివరణ మరింత విడ్డూరం
- సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజల విజ్ఞప్తులు

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :

ఇటీవల సంబవించిన మున్నేర వరదల ప్రళయం ఖమ్మం కార్పొరేషన్‌లోని కొందరు కాంట్రాక్టర్‌లకు కాసుల వర్షం కురిపించిందని పలు విమర్శలు వెల్లువెతుతున్నాయి. ఒక పక్క ప్రజలు సర్వం కోల్పోయి కన్నీరు, మున్నీరుగా విలపిస్తుంటే వారిని ఓదార్చే పనిలో ప్రభుత్వం నిమగ్నమైన తరుణంలో దొరికిందే సందుగా దోచుకున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇటీవల ఆగష్టులో కురిసిన భారీ వర్షాల వల్ల నగరంలోని దానవాయిగూడెం, రామన్నపేట కాలనీ, బొక్కలగడ్డ, సారధినగర్, మోతినగర్, పంపింగ్ వెల్‌రోడ్డు, ప్రకాష్‌నగర్, దంసలపురం కాలనీ ప్రాంతాలు మున్నేరు వరదలకు మునిగిపోయాయి. ఆ ప్రాంతాల వాసులకు ఖమ్మం కమీషనర్ ఆదేశాల మేరకు పునరావాసం కల్పించారు. పునరావాస కేంద్రాల్లోని ప్రజలకు నాణ్యమైన



- పల్లెల్లో కాంగ్రెస్ కమిటీలా..?
- ఇందిరమ్మ హౌసింగ్ కమిటీలా..?
- అధికార నేతలకు తొత్తులుగా మారిన పంచాయతీ కార్యదర్శులు
- ఇందిరమ్మ లబ్ధిదారుల జాబితాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారంటూ ఆరోపణ
- అసలైన అర్హులను మరచిన అధికారులు
- ఒంటెద్దు పోకడలతో వ్యవహరిస్తున్న పంచాయతీ అధికారులు
- ఇదే కొనసాగితే పల్లెల్లో ప్రజా ఆగ్రహానికి గురికావాల్సిందే అంటూ హెచ్చరికలు

## అధికారుల..

# ఒంటెద్దు పోకడలు

### భట్టికి అపకీర్తి తెచ్చేనా...!

చింతకాని, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు గూడు కల్పించేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టే ఇందిరమ్మ ఇళ్ల పథకం ఆదిలోనే హంసపాదు ఎదురైనట్లుంది... ఈ పథకం ఇంకా మొదలుకాకుండానే పల్లెల్లో తీవ్రమైన ప్రజా వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి.. అధికారుల ఒంటెద్దు పోకడలు... అధికార పార్టీ నేతలకు అధికారులు తొత్తులుగా మారటంతో ప్రజా ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు


2వ పేజీలో...


# విద్యుత్ ప్రమాదాల నివారణపై చర్యలు

### సంస్థ సీఎండి కర్నాటి వరుణ్‌రెడ్డి

ఖమ్మం, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పరిధిలో 16 సర్కిళ్ల వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాల నివారణపై ఎప్పటికప్పుడు జాగ్రత్తలను వివరిస్తున్నామని సంస్థ సీఎండీ వరుణ్‌రెడ్డి అన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగడం ఆందోళన కలుగుతుందని, ఇవి ప్రధానంగా భద్రత పట్ల నిర్లక్ష్యం, అవగాహన లోపం వల్ల విద్యుత్ వినియోగదారుల గృహాల్లోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల, నాసిరకం విద్యుత్ పరికాలు వాటం వల్ల, రైతులు స్విచ్‌బోర్డు, మోటార్ స్టార్టర్‌ల దగ్గర భద్రత ప్రమాణాలు


16వ పేజీలో...

## మున్నేరు వరదలు ..

## కాంట్రాక్టర్లకు ముడుపుల వరాలు

(మొదటి పేజీ తరువాయి..)

వసతి, భోజన సౌకర్యాలు కల్పించకపోగా, రెండింతలు ఖర్చు అయినట్లు బిల్లులు సమర్పించారని, అదేవిధంగా వరదల అనంతరం శానిటేషన్ పనుల నిమిత్తం కాంట్రాక్టర్ అడ్డగోలు కాకిలెక్కలు చెపుతూ బిల్లులు పెట్టి వసూలు చేశాడని బాహటంగా చర్చించుకుంటున్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన పనులకు బిల్లులు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం నియోజకవర్గంలో తొలిసారిగా కొన్ని డివిజన్లకు నిధులు కేటాయించారు. గత ప్రభుత్వ పాలనలో నిధులు కేటాయించని కాంగ్రెస్ డివిజన్లకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిధులను కేటాయించడం జరిగింది. కానీ ఖమ్మం కార్పొరేషన్లో 50 మందికి పైగా లైసెన్స్ పొందిన కాంట్రాక్టర్లు ఉన్నప్పటికి కేవలం 6 నుంచి 8 మంది లైసెన్స్ పొందిన కాంట్రాక్టర్లే చక్రం తిప్పుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. చివరికి వీరు కూడా మంత్రి తుమ్మల మొదటి విడత కేటాయించిన నిధులకు ఒక్కరూ కూడా టెండర్లు వేయకపోవడం శోచనీయం. మున్నేరు వరద బాధితులకు పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి భోజన, శానిటేషన్ ఏర్పాట్ల కోసం సుమారు 8 నుంచి 10 వరకు కాంట్రాక్టర్లకు తెలుస్తోంది. వీరిలో శానిటేషన్ పనులకు సంబంధించి ఒక కాంట్రాక్టర్కు ఏకంగా రూ.కోటి వరకు కేటాయించినట్లు ప్రచారం జరుగుతుంది. మిగిలిన భోజన విషయంలో ఇద్దరు నుంచి ముగ్గురు కాంట్రాక్టర్లకు భారీగా కేటాయింపులు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భోజన కాంట్రాక్టర్లు పేరుకే ఎక్కువ మందిని కేటాయించినట్లు ప్రచారం సైతం జరుగుతుంది.

ఒకే కాంట్రాక్టర్కు శానిటేషన్ పేరిట సుమారు రూ.కోటి బిల్లు పెట్టినట్లు సైతం వినికిడి. ఒక్కొక్క పునరావాస కేంద్రాల్లో సుమారు 150 నుంచి 200 మందికి భోజనం ఏర్పాటు చేశారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, సాయంత్రం సమయాల్లో భోజనం ఏర్పాటు చేశారు. సుమారు 8 నుంచి 10 రోజుల వరకు కాంట్రాక్టర్లు భోజనం ఏర్పాటు చేశారు. వీటి బిల్లు సుమారు రూ.1.5కోట్లు ఉండవచ్చనే ఆ కమీషనర్ ఐఏఎస్ అధికారి కావడంతో కాంట్రాక్టర్లు పెట్టిన బిల్లును ఒకటికి రెండు సార్లు పరిశీలిస్తారని, ముందుగానే పెద్ద బిల్లును పంపేందుకు సిద్ధమయ్యారని, దీనికి తోడు అసిస్టెంట్ కమీషనర్ బదిలీ కావడంలో కాంట్రాక్టర్లకు మరో వరంగా మారిందని ప్రచారం జరుగుతుంది.

**-ఈ విషయంపై ప్రభాతవార్త గత అసిస్టెంట్ కమీషనర్ వివరణ కోరగా**

మధిర మున్సిపాలిటీ కమీషనర్గా వెళ్ళిన గత ఖమ్మం కార్పొరేషన్లో



అసిస్టెంట్ కమీషనర్గా విధులు నిర్వహించిన సంపత్కుమార్ను ప్రభాతవార్త వివరణ కోరగా ... మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో వారికి పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయడం జరిగిందని, శానిటేషన్ పనులు చేసేందుకు ఎవరు రాకపోవడంతో ఒకే కాంట్రాక్టర్కు సుమారు రూ.70లక్షల నుంచి రూ.80లక్షల వరకు పనులను కేటాయించడం జరిగిందని అన్నారు. శానిటేషన్కు సంబంధించి సుమారు రెండు కోట్ల మేర పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. భోజనాల ఏర్పాటు తన పరిధి కాదని వివరణ ఇచ్చారు.

ఇదిలా ఉండగా కార్పొరేషన్ పరిధిలో సుమారు 50 మంది వరకు కాంట్రాక్టర్లు ఉండగా .. శానిటేషన్ పనుల నిమిత్తం కాంట్రాక్టర్లు ఎవ్వరూ ముందుకు రాలేదని వివరణ ఇవ్వడం పట్ల పలు అనుమానాలను తావిస్తుంది.

ప్రజాప్రతినిధులను మజ్జిక చేసుకునే ఆ కాంట్రాక్టర్ కారణంగా మిగిలిన కాంట్రాక్టర్లు ముందుకు రాలేదా ..? లేక మరేదేమైనా కారణం ఉందా అన్నది ప్రశ్నార్థకం.

ఏది ఏమైనా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించి కాకిలెక్కలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్లపై విచారణ జరిపించి రుజువైతే బ్లాక్లిస్టులో పెట్టి చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అధికారుల ఒంటెద్దు పోకడలు

(మొదటి పేజీ తరువాయి..)

వెల్లువెత్తుతున్నాయనటంలో సందేహం లేదనిపిస్తుంది... గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులను ఎంపిక చేయాలంటే ఇందిరమ్మ హౌసింగ్ కమిటీ ద్వారానే ఉంటుందని ఏ రాజకీయ నాయకుల ప్రమేయం ఉండబోదని స్పష్టంగా అనేకమార్లు ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే కానీ గ్రామాల్లో ఇందిరమ్మ హౌసింగ్ కమిటీ సభ్యులను ఎక్కడ కూడా గ్రామసభల ద్వారాగాని, ప్రత్యేక పంచాయతీ సమావేశాల ద్వారా గాని ఎన్నుకున్న దాఖలాలు ఇంతవరకు లేవు ఏ గ్రామంలో గ్రామ సభలు పెట్టలేదు కనీసం గ్రామంలో ఉన్న ప్రధాన ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులతో సమావేశం ఏర్పాటు చేయలేదు అలా ఏమీ చేయకుండానే ఇందిరమ్మ హౌసింగ్ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని అధికారులు చెప్పటం విరుద్ధంగా ఉందని ప్రతిపక్ష నేతలు మండిపడుతున్నారు. ఈ కమిటీ సభ్యులు కూడా గోప్యంగా ఉంచి ఎక్కడా కూడా బహిరంగంగా ప్రకటన చేసిన దాఖలాలు ఎవరైనా అడిగినా కానీ కనీసం అదిచెప్పే పరిస్థితి లేకుడా దాటవేసే ధూరంలో పంచాయతీ కార్యదర్శులు ఉన్నారని అసలు కమిటీ రహస్యంగా ఉంచుటమేంటని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలా కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు నాయకుల పేర్లతో కమిటీలు ఏర్పాటు చేస్తే అది కాంగ్రెస్ కమిటీ అవుతుంది తప్ప... ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక చేసే హౌసింగ్ కమిటీ ఎలా అవుతుందని అధికారులు చెప్పాలని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధిర నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న తరుణంలో ఇక్కడ ఏకపక్షంగా కమిటీలు వేసి భట్టిని అప్రతిష్ఠ పాలు చేసే కోణంలోనే పనిచేస్తున్నారని రాజకీయ మేధావులు చర్చించుకుంటున్నారు. ఇందిరమ్మ హౌసింగ్ కమిటీలు కాంగ్రెస్ కమిటీలుగా అవతారం ఎత్తడంతో కచ్చితంగా డిప్యూటీ సీఎంకి అపకీర్తి వస్తుందని ఆ విధంగా తమ పార్టీ నేతలు వ్యవహరిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. అధికార పార్టీ నాయకులకు స్థానిక పంచయతీ కార్యదర్శులు తొత్తులుగా మారి వారు చెప్పిందే వేదవాక్కుగా తీసుకొని ఇష్టా రాజ్యంగా లబ్ధిదారుల జాబితా కూడా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిని రాయడం జరిగిందన్నారు. వాస్తవానికి నిజమైన అర్హులను మరిచి అనర్హులుగా ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తల పేర్లతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను తయారు చేశారంటే ఏ స్థాయిలో అధికారులు ఒంటెద్దు పోకడ ఉందో అర్థం అవుతుందని పలువురు దీన్ని బట్టి చూస్తే అర్థమవుతుందని అన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో ఇప్పటివరకు గూడు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం గూడు కల్పించకపోతే ప్రజా వ్యతిరేకాన్ని మూటగట్టుకుంటుంది. అసలు గూడు కల్పించడం ఏమో దేవుడెరుగు ఆనీ పల్లెల్లో మాత్రం చిచ్చుపెట్టి ప్రజల్లో ఆందోళన ఆగ్రహానికి గురవుతుందని వాళ్లు హెచ్చరిస్తున్నారు. ఇదే తంతు కొనసాగితేతగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి పల్లెల్లో వేసినటువంటి ఇందిరమ్మ హౌసింగ్ కమిటీలను పునఃపరిశీలించి ఆ కమిటీలను పారదర్శకంగా రాజకీయాలకు పార్టీలకతీతంగా గ్రామసభలు నిర్వహించి అఖిల పక్ష నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఆ సమక్షంలోనే ఆ కమిటీని ఎంపిక చేసి నిజమైన అర్హులైన నిరుపేదల లబ్ధిదారుల ఎంపికను చేసే విధంగా కృషి చేసి ప్రజలకు అండగా ఉండాలని పలువురు కోరుతున్నారు.

## మహిళలు ఆర్థికంగా

## నిలదొక్కుకోవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

ఇందిరా మహిళా సంఘాల సభ్యులతో ఉపముఖ్యమంత్రి ముచ్చటించారు. మహిళా సంఘాలకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలు, వడ్డీ రుణాలతో ఎటువంటి వ్యాపారాలు చేస్తున్నారు .. లాభసాటిగా నడవడానికి తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ .. గత ప్రభుత్వ హయాంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు బంద్ చేశారని, ఇందిరమ్మ రాజ్యం రాగానే మహిళలకు మరోసారి వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని పునఃప్రారంభించామని అన్నారు. వడ్డీ లేని రుణాలపై మహిళా సంఘాలకు సమాచారం అందించాలని, వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తుందని, మహిళా సంఘాల దగ్గర వసూలు చేయడానికి వీలు లేదని ఉపముఖ్యమంత్రి తెలిపారు. గతంలో మాదిరిగా మహిళా సంఘాలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్ను ఖమ్మం జిల్లా కలెక్టరేట్లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. స్వయం మహిళా సంఘాలచే క్యాంటీన్ ఏర్పాటు చేశామని, దీని వల్ల మహిళలు కొంత ఆదాయం సంపాదించాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకున్నదని అన్నారు. మహిళలను మహాలక్ష్మిగా కొలుస్తామని, స్త్రీలను గౌరవించుకునే విధంగా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 48 గంటల్లో ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, టికెట్ ఖర్చులను ప్రభుత్వమే ఆర్టీసీకు చెల్లిస్తుందని అన్నారు. ప్రతి నెల రూ.400ల కోట్లు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కొరకు చెల్లిస్తున్నామని తెలిపారు. ఇంట్లో వినియోగించే గ్యాస్ సిలిండర్కు సబ్సిడీపై రూ.500లకే సరఫరా చేస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం మహిళా సంఘాలకు రూ.20వేల కోట్లకు పైగా వడ్డీ లేని రుణాలు అందిస్తామని, దీనికి పూర్తి స్థాయిలో ప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తుందని అన్నారు. ప్రతి శాసనసభ నియోజకవర్గ పరిధిలో మహిళలకు ప్రత్యేకంగా చిన్న, చిన్న పరిశ్రమలు ఏర్పాటుకు ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, స్థలం ఎంపిక జరుగుతుందని, అక్కడ రోడ్లు, కరెంటు, డ్రైన్ మొదలగు మౌళిక సదుపాయాలు ప్రభుత్వమే కల్పిస్తుందని అన్నారు. మహిళాసంఘాలు ఉత్పత్తి చేసే పరికరాలకు మార్కెట్ కూడా ప్రభుత్వమే కల్పించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ మహిళల అభివృద్ధి ఉండాలని అన్నారు. భవిష్యత్తులో పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో కూడా మహిళలకు భాగస్వామ్యం కల్పిస్తామని అన్నారు. మధిరలో ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వానికి ఎక్కడ ఏ అవకాశం వచ్చినా మహిళలకు ఆదాయం సమకూర్చేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ఖాన్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు, సత్యానారాయణ, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డీఆర్డీవో సన్యాసయ్య, డీఆర్వో ఎం.రాజేశ్వరి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి మంత్రంతోనే సుడా లోకి మధిర సెగ్మెంట్

**మధిర అక్టోబర్ 27, ప్రభాతవార్త :**

స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోకి మధిర నియోజకవర్గం లోని 91 గ్రామాలను విలీనం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రధానంగా ప్రభుత్వానికి ఆదాయంతో పాటు అర్బన్ ఏరియా పరిధిలోకి గ్రామాలను తీసుకురావడం ద్వారా నియోజకవర్గానికి అభివృద్ధి బాటలు వేసేందుకు దోహదపడేలా మధిర సెగ్మెంట్ను సుడా పరిధిలో విలీనం చేయడం జరిగినట్లు తెలిసింది. సెగ్మెంట్ పరిధిలోని ముదిగొండ మండలంలో 19 గ్రామాలు చింతకాని మండలంలో 10 గ్రామాలు బోనకల్లో 18 మధిరలో 20 ఎర్రుపాలెం మండలంలో 24 గ్రామాలు అర్బన్ అథారిటీ పరిధిలోకి వెళ్లనున్నాయి. మధిర నియోజకవర్గం ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతంగా




ఉంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని సరిహద్దు నియోజకవర్గాల అభివృద్ధికి, ఆ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి పటిష్టమైన చర్యలు చేపడుతున్న సంగతి విధితమే. ఈ నేపథ్యంలో ఆంధ్ర రాష్ట్ర సరిహద్దు ప్రాంతంగా ఉన్న మధిర నియోజకవర్గంపై ఈ అభివృద్ధి ప్రభావం పడనుండటంతో పాటు ఈ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అభివృద్ధి పరిచేందుకు అన్ని విధాలుగా ప్రణాళికలు సిద్ధం చేస్తుండడంతో ఔత్సాహికులైన పారిశ్రామిక పెట్టుబడిదారులను ఆకర్షించేందుకుగాను సుడా పరిధిలోకి మండలాలను విలీనం చేయడం సానుకూలమైన పరిస్థితులకు దోహదపడుతుందని అంచనా. ఇప్పటికే ఆంధ్ర సరిహద్దు మండలంగా ఉన్న ఎర్రుపాలెం సమీపంలో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి, ఆ రాష్ట్ర రాజధాని అమరావతికి ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ మీదుగా రైల్వే లైన్ను నిర్మించే ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదం తెలపడం ప్రత్యక్షంగా ఈ ప్రాంత భవిష్యత్తు అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పవచ్చు గ్రామాలను అర్బన్ ఏరియా పరిధిలోకి తీసుకురావడం ద్వారా ఆ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు పూర్తి పారదర్శకమైన రీతిలో పర్యవేక్షణ నిర్వహించడం సాధ్యమవుతుందని చెప్పవచ్చు అలాగే సుడా పరిధిలో అనుమతుల ప్రక్రియ కొనసాగనుండడంతో పట్టణ అభివృద్ధికి నిధులు కూడా అదే రీతిలో ప్రభుత్వాల నుండి విడుదల అయ్యే అవకాశాలు ఉన్నట్లు అంచనా, అర్బన్ ఏరియా అథారిటీలోకి విలీనమైన ప్రాంతాలలో అభివృద్ధికి మార్గం సుగమం కానుండడం ద్వారా మధిర నియోజకవర్గం అభివృద్ధిపరంగా భౌగోళికరూపు రేఖలు మారనున్నాయని చెప్పవచ్చు.

నామినేటెడ్గా దక్కనున్న డైరెక్టర్ పోస్టులు సుడా పరిధి విస్తరణ జరగడంతో జిల్లాలోని ప్రస్తుతం ఉన్న ఖమ్మం పాలేరు నియోజకవర్గ పరిధితో పాటు వైరా, మధిర, సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని శాసన సభ్యుల ప్రభావంతో పాటు ఆయా నియోజకవర్గాల పరిధిలో ఆశావాహులుగా ఉన్న వారికి పాలకమండలిలో డైరెక్టర్లుగా నామినేటెడ్ పోస్టుగా అవకాశం కల్పించే వీలుండనున్నది.

# వంటిల్లు వైద్యశాల ఇల్లాలే వైద్యురాలు



*వైరా, అక్టోబర్27,ప్రభాతవార్త:*

ప్రతిఒక్కరూ నిత్య జీవితంలో ఎంత బిజీగా ఉన్న ఆరోగ్య మెళకువలు పాటించి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని సూచించారు. వైరాలోని కామిశెట్టి కళ్యాణ మండపంలో కామిశెట్టి సుబ్బారావు ఫ్రీడమ్ ఫైడర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం కామిశెట్టి వెంకటకృష్ణారావు జ్ఞాపకార్ధం ఆయన తమ్ముళ్ళు కామిశెట్టి రాజారావు, కామిశెట్టి రవికఉమార్ డాక్టర్ మాచినేని రామకృష్ణతో నిర్వహించిన ఉచిత ఆరోగ్య అవగాహన సదస్సును ఆమె జ్యోతిప్రజ్వాలన చేసి మాట్లాడారు. డాక్టర్ మాచినేని జనరిల్ మందులు లేకుండా





ఎంతోమంది ప్రాణాలు కాపాడినట్లు వివరించారు. తమ ఇంట్లో వంట మనిషిగా పనిచేస్తున్న సుబ్బారావు ప్రోత్సాహంతో తాను కూడా మాచినేని డైట్‌ను అనుసరించి సుమారు 12 కిలోల వరకు బరువు తగ్గినట్లు వివరించారు. మెడికల్ మాఫియా మొత్తం వీఆర్‌కె మీద దాడులు చేసిన ఆయన తన డైట్‌లో ఎంతోమంది ప్రాణాలు కాపాడినట్లు తెలియజేశారు. తాను నిత్యం జిమ్‌లో గంటన్నర మేర వ్యాయామం చేసిన ప్రతిరోజు తప్పకుండా వీరికే డైట్‌ను అనుసరిస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళలు హార్మోన్ లీన్ బ్యాలెన్స్ కోసం మాచినేని డైట్‌ను అనుసరించాలని సూచించారు.

### వంటిల్లే వైద్యశాల...ఇల్లాలే వైద్యురాలు

దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఆసుపత్రిలో వైద్యులు ఇచ్చే అవసరమైన మందులు వాడకుండా వంటిల్లే వైద్యశాల. ఇల్లాలే వైద్యురాలు అనే నినాదంతో డైట్‌ను అనుసరించి రోగాలను నివారించుకోవాలని ప్రకృతి ప్రేమికుడు, డైట్ గురు డాక్టర్ మాచినేని రామకృష్ణ తెలిపారు. ఉచిత ఆరోగ్య అవగాహన సదసునసలో భాగంగా అధిక బరువు, డయాబెటిస్, బిపి, థైరాయిడ్, పిసివోడి, సంతానలేమి, ఆస్, పాటిలివర్, కిడ్నీ, స్టోన్స్, మైగ్రేన్, గురక, స్పాండిలైటిస్, క్యాన్సర్, జాయింట్ పెయిన్స్ తదితర దీర్ఘకాలిక వ్యాధులు సోకే లక్షణాలను ఆయన వివరించారు. ఆసుపత్రికి వెళ్లకుండా మందులు వాడకుండా వంటిట్లో దొరికే సాధారణమైన ఔషధాలు, మనం తీసుకునే ఆహార జాగ్రతలు, వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తదిరత వాటిపై వీరమాచినేని రామకృష్ణ అవగాహన కల్పించారు. ఎటువంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఆసుపనరతిలో ఒక్క రూపాయలు ఖర్చు లేకుండా తమ వ్యాధులను నివారించే పద్ధతులను వివరించారు. అనంతరం సదస్సుకు హాజరైన రోగులు, ప్రజలు సందేహాలను డాక్టర్ మాచినేని రామకృష్ణ నివృత్తి చేశారు. ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, శీలం వెంకటనర్సిరెడ్డి, పోదిలి హరినాధ్, పాలేటి నర్సింహారావు, పమ్మి అశోక్, చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి, దారవాణి పాలేటి నర్సింహారావు, కామిశెట్టి రాజారావు, రవికుమార్ పాల్గొన్నారు.

# వాడవాడలా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించాలి...

*చింతకాని అక్టోబర్ 27, ప్రభాతవార్త:*

వచ్చే నెల ఆరవ తేదీన అంబేద్కర్ వర్ధంతి వేడుకలను వాడవాడల ఘనంగా నిర్వహించాలని బిఎస్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర ఉపేందర్ సాహూ పేర్కొన్నారు మండల కేంద్రమైన చింతకానిలో మధిర అసెంబ్లీ సమీక్షా సమావేశం అసెంబ్లీ అధ్యక్షులు గంధం వంశీ అధ్యక్షతన ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల నాగరాజు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లెపొంగు విజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి, మధిర అసెంబ్లీ ఇన్‌చార్జి దారెల్లి రమేష్, చింతకాని మండల అధ్యక్షులు ఉసికల నవీన్, బిఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు కమల్‌రాజ్, విష్ణు, సిద్దు, ప్రవీణ్, ఆనంద్, గోవిందు, పవన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటాం

## క్రికెట్ ప్రాక్టీస్ కోసం గ్రౌండ్‌లలో నెట్స్ ఏర్పాటు చేయిస్తాం

## - ముగిసిన క్రికెట్ పోటీలు

### - బహుమతులు అందజేసిన మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామి

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో నిర్వహించినటువంటి టీ30 ఛాంపియన్స్ క్రికెట్ లీగ్ మ్యాచ్‌లో విజేతలకు, మిగతా టీం ప్లేయర్లకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామి మాట్లాడుతూ...



మున్సిపాలిటీ పరిధిలోని గ్రౌండ్ పరిసర ప్రాంతంలో పిల్లలకు బీకేసీసీ ప్లేయర్లకు నెట్స్ ఏపిస్తామని, మున్సిపల్ ద్వారా క్రీడాకారులుక తగు అభివృద్ధి చేసే విధంగా కృషి చేసి కొత్తగూడెంలో క్రీడలకు అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ట్రాఫిక్ ఎస్సై నరేష్



మాట్లాడుతూ... విద్యార్థులకు చిన్న వయస్సు నుంచే క్రీడలకు పంపించడం వల్ల ప్రస్తుత కాలంలో చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చేయవచ్చని అన్నారు.డాక్టర్ బీఎస్‌రావు మాట్లాడుతూ... బీకేసీసీ పిల్లలకు తనవంతు అన్ని రకాల సహకారాలు అందిస్తామని అన్నారు. విద్యుత్‌శాఖ అధికారి బాబు నాయక్ మాట్లాడుతూ... మా డిపార్ట్‌మెంట్, బీకేసీసీ వారి సహాయంతో ముమ్మందు ఇంకా చాలా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఇంకా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తామన్నారు. వార్డు కౌన్సిలర్ వేముల ప్రసాద్ మాట్లాడుతూ... మున్సిపల్ ఆధ్వర్యంలో ఉన్న ప్రగతి మైదాన్ అభివృద్ధికి, క్రికెట్ నెట్స్ కోసం నావంతు ఏం సహాయ సహకారాలు కావాలన్నా నా సొంత ఖర్చులతో కూడా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన ఎడ్యుకేషనల్ డిపార్ట్‌మెంట్ వారికి మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, ఈఎన్‌టీ సర్జన్ బీఎస్ రావు, కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై నరేష్, తెలంగాణ విద్యుత్‌శాఖ ఏడీఈ బాబునాయక్, ఎస్ఎస్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ అధికారి ఎం.శ్రీణివాసరావులు పాల్గొన్నారు. అంతేకాకుండా బీకేసీసీలో శిక్షణ తీసుకుంటున్న జూనియర్ ప్లేయర్లకు అభినందించారు. భవిష్యత్తులో అకాడమీలో నేర్చుకుంటున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఈ మ్యాచ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన సురేష్, బెస్ట్ బౌలర్ బి.శంకర్, బెస్ట్ బ్యాట్‌మెన్ లోకేష్, బెస్ట్ కీపర్ కృష్ణారావులను అభినందించారు.

## నేరాలు-దారుణాలు

# కామేపల్లి, కారేపల్లి, ఏన్కూరు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి...

## పంట నష్టం వాటిల్లిన రైతులకు ఎకరాకు రూ.25వేలు పరిహారం చెల్లించాలి



*కామేపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:*

ప్రభుత్వం పత్తి పంటకు మద్దతు ధర కల్పించాలని ఖమ్మం పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్,లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు డిమాండ్ చేశారు.కామేపల్లి గ్రామంలో దెబ్బతిన్న పత్తి చేలను ఆదివారం వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.బాధిత రైతులను పంట నష్టంవివరాలను అడిగితెలుసుకున్నారు.ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పత్తి చేనులు భారీగా దెబ్బతినడంతో రైతులకు నష్టం వాటిల్లిందన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ.... రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లేదని వాపోయారు.ఎకరాకు 15క్వింటాలు రావాల్సిన దిగుబడి ఈ సంవత్సరం 4క్వింటాలు కూడా రావడం లేదని, వచ్చిన తక్కువ పంట అమ్ముకోవడానికి కూడా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం దారుణమనని ఆవేదన వ్యక్తం చేశారు.పత్తి ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసే కామేపల్లి, కారేపల్లి, ఏన్కూరు మండలాలలో కాకుండా జిన్నింగ్ మిల్లులు ఉన్న ఖమ్మం చుట్టూ ప్రక్కల సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు పట్ల ఎంత చిత్తశుద్ది ఉన్నదో... అర్దమవుతుందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కామేపల్లిలో సీసీఐ కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర బడ్జెట్‌లో కామేపల్లి, కారేపల్లి, ఏన్కూర్ మండలాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఇప్పటికైనా ఈ మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించి ప్రతి ఎకరాకు రూ.25వేలు నష్ట పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు,మాజీ ఉపసర్పంచ్ పుచ్చకాయల సత్యనారాయణ, ఖమ్మం జిల్లా నాయకులు కర్నాటి అశ్విని కుమార్,పుచ్చకాయల రామకృష్ణ,రైతులు అజ్మీర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల యుటీఎఫ్ అధ్యక్షులుగా నల్లమోతు

*కామేపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:*



కామేపల్లి మండల టీఎస్ యుటీఎఫ్ అధ్యక్షులుగా నల్లమోతు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా జక్కుల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. వారి ఎన్నిక పట్ల యుటీఎఫ్ సంఘ సభ్యులు, ఉపాధ్యాయులు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు.కాగా సంఘ అభివృద్ధికి,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని నూతన అధ్యక్ష,కార్యదర్శులు తెలిపారు.

# లావుడ్యా లచ్చు మృతి తీరని లోటు

*కామేపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:*



లాల్యతండా గ్రామ సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు లావుడ్యా రామ తండ్రి లచ్చు మృతి పట్ల సీపీఎం మండల కమిటీ సంతాపాన్ని వ్యక్తం చేశారు.లచ్చు మృతదేహంపై సీపీఎం సీనియర్ నాయకులు వింజం నాగభూషణం పూలమాలవేసి ఆదివారం నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో దుగ్గి కృష్ణ, అంబటి శ్రీనివవాస్‌రెడ్డి,బాదావత్ శ్రీనివాస్, గుండా వెంక ట్‌రెడ్డి, అడపా ఉపేందర్, లావణ్య, రామ, లావుడ్యా రవి, వీరన్న పాల్గొన్నారు.




# యువత రాజకీయాల్లో రాణించాలి

**-ఫారెస్టు డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఆసక్తి గల యువత రాజకీయాల్లోకి వచ్చి చైతన్యవంతంగా ముందుకు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఫారెస్టు డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య అన్నారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని గంగోలు గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వీరమాచినేని వినీల్ ఆధ్వర్యంలో ఆదివారం యువజన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు పొదెం వీరయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ .. సమాజంలో ఉన్న రుగ్మతలను పోగొట్టి చెడును పారద్రోలే బాధ్యత యువత చేతిలో ఉందని ఒక జాతి నిర్మాణంలో యువత పాత్ర చాలా విశిష్టమైనదని, యువత చేసే మంచి పనులు భవిష్యత్తు తరాలకు ఉపయోగపడతాయని ఆయన అన్నారు. గతంలో విద్యను అభ్యసించడానికి పాఠశాలకు వెళ్లేందుకు 5,6 కిలోమీటర్లు కాలినడకన పాఠశాలకు వెళ్లి విద్యనభ్యసించే వాళ్ళమని, ఈ రోజు సాంకేతికత ఎంతో అభివృద్ధి చెందిందని, సాంకేతికతను అందిపుచ్చుకుని మేదస్సును, శక్తిని పెంచుకుని సమాజ నిర్మాణానికి బాటలు వేయాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. గంగోలు గ్రామానికి వచ్చిన పొదెం వీరయ్యను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లపు దుర్గాప్రసాద్, చందా సంతోష్, శిరపు అప్పలరెడ్డి, నటరాజస్వామి, సందీప్, హరికృష్ణ, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

**-ఇందిరమ్మ కమిటీలో కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం చేయాలి**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ఇందిరమ్మ కమిటీల నిర్మాణాల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలని పొదెం వీరయ్యకు పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈ సందర్భంగా ఒక వినతిపత్రాన్ని సమర్పి ంచారు. ఇందిరమ్మ కమిటీలో కాంగ్రెస్ పార్టీకు వ్యతిరేకంగా పనిచేసిన బీఆర్ఎస్, సీపీఐ నాయకులు, కార్యకర్తల పేర్లు కమిటీలో చేర్చడం కాంగ్రెస్ కార్యకర్తల్లో తీవ్రమైన నిరాశ, అసంతృప్తి ఉందని, దాని ప్రభావం స్థానిక ఎన్నికలపై కూడా పడే అవకాశం ఉన్నందున ఇందిరమ్మ కమిటీల విషయంలో పరిశీలన చేయాలని పొదెం వీరయ్యకు వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువులు స్వాధీనం

**-దుమ్ముగూడెం పోలీసుస్టేషన్‌కు తరలింపు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలో అక్రమంగా పశువులను కొనుగోలు చేసి గోదావరి నదిని దాటించి అశ్వాపురం తీసుకువెళ్ళేందుకు ప్రయత్నించిన వారిపై దుమ్ముగూడెం పోలీసులు అడ్డుకట్ట వేశారు. అశ్వాపురం మండలానికి చెందిన కొందరు వ్యక్తులు దుమ్ముగూడెం మండలంలోని భీమవరం, మారాయిగూడెం పరిసర గ్రామాల్లోని పశువులు కొనుగోలు చేసి తరలిస్తుండగా ... దుమ్ముగూడెం పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎస్సై గణేష్ తన సిబ్బందితో కలిసి గంగోలు గ్రామ సమీపంలో ఉన్న గోదావర నది సమీపంలో పశువులను అదుపులోకి తీసుకుని వివరాలు సేకరించారు. అనంతరం అక్రమంగా తరలిస్తున్న 34 పశువులను దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పొంగులేటి చారిటబుల్ ట్రస్ట్ వైద్యశిభిరం విజయవంతం

**-ఉచిత వైద్యశిభిరంలో 300ల మంది రోగులకు వైద్యపరీక్షలు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



పొంగులేటి స్వరాజ్యం, రాఘవరెడ్డి, చారిటబుల్ ట్రస్ట్ (పీఎస్ఆర్) ఆధ్వర్యంలో భద్రాచలం కిమ్స్ హస్పిటల్ వారి సౌజన్యంతో దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో ఆదివారం ఉచిత వైద్యమెగా శిభిరాన్ని నిర్వహించారు. కిడ్స్ క్యాప్టివేషన్ పాఠశాలలో జరిగిన ఉచిత మెగా వైద్యశిభిరంలో 300ల మంది రోగులకు వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. నిపుణులైన వైద్యులచే నిర్వహించిన ఈ వైద్యశిభిరంలో షుగర్, బీ.పీ, ఈసీజీ తదితర పరీక్షలు నిర్వహించారు. ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాలకు చెందిన ప్రజలు ఈ వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల కిమ్స్ హస్పిటల్ యాజమాన్యాన్ని ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈ కిమ్స్ హస్పిటల్ మేనేజ్‌మెంట్ భీమ్‌రెడ్డి బాబురావు, చావా శివరామకృష్ణ, మార్కెటింగ్ టీమ్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిదర్భార్‌కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటిడిఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరు కావాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటిడిఏ సమావేశ మందిరంలో హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలి -టీపీటీఎఫ్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



ఐదు విడతల కరువు భత్యం (డీఏ) పెండింగ్‌లో ఉండగా ప్రస్తుతం ఒక్క విడతను మాత్రమే విడుదల చేయడం, జీవో 317 సమస్యలపై దాట వేత వైఖరి పట్ల రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులంతా తీవ్రంగా నిరసిస్తున్నారని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు బుటారి రాజు, జిల్లా అధ్యక్షుడు తాటి సత్తిబాబు, ఉపాధ్యాయ దర్శిని సంపాదకవర్గ సభ్యులు మునిగడప రామాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సందర్భంగా అదికారంలోకి వచ్చిన 15 రోజుల్లో బకాయి పడిన మూడు విడతల కరువు భత్యం విడుదల చేస్తామని, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరిస్తామని, జీవో 317 బాధితులందరికి న్యాయం చేస్తామని మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటించుకున్న విషయాన్ని ప్రభుత్వానికి గుర్తు చేశారు. కనీసం రెండు విడతల కరువు భత్యం అయినా ఇస్తారని ఉద్యోగులు ఆశగా ఎదురు చూస్తున్న సందర్భంలో కేవలం ఒక్క విడత కరువు భత్యం మాత్రమే విడుదల చేయడంతో ఉద్యోగులు జీర్ణించుకోలేకపోతున్నారని వారన్నారు. ప్రభుత్వం పెట్టే ఖర్చులన్ని పెడుతూనే ఉద్యోగులకు న్యాయంగా ఇవ్వాల్సిన కరువు భత్యంలకే ఆర్థిక పరిస్థితి ఆటంకమవుతుందని చెప్పడం సరికాదని వారన్నారు. కరువు భత్యంతో పాటు జీవో 317 సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃస మీక్షించుకోవాలని, ఇతర సమస్యల పరిష్కారం కోసం ముఖ్య మంత్రి హామీ ఇచ్చినట్లు ఉపసంఘాన్ని నియమించి సమస్యలన్నింటిని కాలయాపన లేకుండా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## భద్రాద్రిలో హైడ్రా తరహాలో ప్రత్యేకాధికారిని నియమించండి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

హైడ్రా చట్టానికి ప్రత్యేక కమీషనర్‌ను నియమించినట్లు ఏజెన్సీలో షెడ్యూల్ ప్రాంత చట్టాలను ఆదివాసీలకు ఉన్నటువంటి సర్వహక్కులను కాపాడే కమీషనర్‌ను నియమించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సొందె మల్లుదొర డిమాండ్ చేశారు. ఆదివారం అంబేద్కర్ సెంటర్‌లో జరిగిన ఆ సంఘ సమావేశంలో మల్లుదొర మాట్లాడుతూ ... భద్రాచలం ఏజెన్సీలో గిరిజనేతరుల అవినీతి పరంపర సాగుతుందని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతంలో రాజకీయం నడిపిస్తున్న కొందరు గిరిజనేతరులు అక్రమాలకు పాల్పడుతూ విలువైన సంపద వనరులను దోచుకుపోతున్నారని అన్నారు. ఇక్కడ ఒక అధికార వ్యవస్థ ఉన్నా కానీ అక్రమాలను ఆపడంలో విఫలమవుతున్నారని, 1/70 చట్టానికి విరుద్ధంగా అక్రమ బహుళ అంతస్తులు కడుతున్నారని అన్నారు. కావున అక్రమాలకు అడ్డకట్ట వేస్తూ హైడ్రా తరహాలో చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ఒక ప్రత్యేక అదికారిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో కూరం బొర్రయ్య, కొర్సా రామచంద్రయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి కోరం మురళి, కారం గోపాల్, కొమరం విష్ణు, నాగేష్, సోందె శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వారీగా వర్గీకరణ

**-జనాభా దామాషా ప్రకారం అమలు చేయాలి**

**-మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణపై ముందుకు పోవడం హర్షించదగ్గ పరిణామం అని 30 యేండ్ల మాదిగల సుదీర్ఘ నిరీక్షణకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వర్గీకరణ చేయడం ద్వారా తెరదించబోతున్నాడని మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భద్రాచలంలోని బ్రిడ్జి సెంటర్ నుంచి వందలాది మందితో అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గడ్డం శ్రీరామ్ అధ్యక్షతన జరిగిన ర్యాలీని ఉద్దేశించి పిడమర్తి రవి మాట్లాడుతూ .. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ పట్ల సరైన ధృకృథం లేక కొందరు రాష్ట్రాన్ని యూనిట్‌గా చూస్తున్నారని, రాష్ట్రంలో జిల్లాల వారీగా ఉద్యోగ నియామకాలు చేపట్టే సందర్భాలో మాదిగలు గణనీయంగా నష్టపోయే అవకాశం ఉందని, అందుకు ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను జిల్లాల వారీగా వర్గీకరణ చేపట్టే అంశాన్ని పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కొడారి దీరన్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండమీది గోవిందరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గద్దల నాగేశ్వరరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్‌మట్టే గురుమూర్తి, నాయకులు బెజవాడ శ్రవణ్, మాదిగ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కమహేష్, దేవరకొండ నరేష్, ఆవులూరి సత్యనారాయణ, నక్క శాంతకుమార్, చింత నాగముత్యం, నక్క రత్నకుమారి, మల్లీశ్వరి, గడ్డం చిట్టెమ్మ, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## మనోహరంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహోత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## రైలుకింద పడి వ్యక్తి ఆత్మహత్య



**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:** గుర్తు తెలియని వ్యక్తి ఆదివారం తెల్లవారుజామున 3.30 గంటలకు ఒక గుర్తు తెలియని మగ మనిషి (25-30) భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ యార్డులో జీఎల్-2 టవర్ కార్ షెడ్ పక్కన ఉన్న రైల్వే ట్రాక్‌పై ఏదో గుర్తు తెలియని రైలు బండి కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. మృతుడి ఎడమచేయిపై (4-4-24 ఐ మిస్ యూ అమ్మా) అని పచ్చబొట్టు ఉంది. మృతుడి ఒంటిపై బ్లాక్ కలర్ షర్ట్, గోధుమరంగు పాయింట్, నడుముపై పంచరంగుల మొలతాడు ఉంది. బల భాగం, రైలు పట్టాలపై పెట్టుట వల్ల తల సగానికి పగిలిపోయి నుజ్జునుజ్జైంది. లోకో పైలెట్ సమాచారం ఇవ్వడంలో ఆన్‌డ్యూటీ డిప్యూటీ స్టేషన్ మాస్టర్ ఫిర్యాదు మేరకు భద్రాచలం రైల్వే జీఆర్‌పీ ఎస్సై సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు తెలిసిన వారు 9989025481, 8712658600, 9494790619 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

## జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలు జరగవు

### - జిల్లా ఫైర్ అధికారి క్రాంతికుమార్

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:** దీపావళి పండుగ సందర్భంగా టపాసులు, బాంబులు పేల్చే సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలు జరగవని ఫైర్ ఆఫీసర్ క్రాంతికుమార్ పలు సూచనలు చేశారు. అగ్ని భద్రత కోసం చేయాల్సినవి...



1. లైసెన్సు పొందిన విక్రేతల నుంచి పటాకులను కొనుగోలు చేయండి. ప్రమాదాలను తగ్గించడానికి చట్టబద్ధంగా ఆమోదించబడిన నాణ్యమైన పటాకులను మీరు కొనుగోలు చేశారని నిర్ధారించుకోండి.
2. బహిరంగ ప్రదేశాల్లో పటాకులు పేల్చండి. భవనాలు, వాహనాలు, మండే పదార్థాలకు దూరంగా పార్కులు లేదా పెద్ద మైనదానాలు వంటి బహిరంగ ప్రదేశాల్లో లైట్ క్రాకర్లు పేల్చాలి.
3. దగ్గరలో ఒక బకెట్ నీరు ఉంచండి . అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎల్లప్పుడు నీటిని అందుబాటులో ఉంచుకోవాలి
4. కాటన్ దుస్తులు ధరించాలి. సింథటిక్ దుస్తులు సులభంగా మంటలను అంటుకునే అవకాశం ఉన్నందున అగ్ని సంబంధిత గాయాల ప్రమాదాన్ని తగ్గించడానికి పత్తి వస్త్రాలను ధరించడానికి ఇష్టపడండి.

- క్రాకర్స్ భద్రతా చర్యలను అనుసరిస్తున్నామని నిర్ధారించడానికి...

6. పటాకులను సరిగా పారవేయండి.. క్రాకర్లు పేల్చిన తర్వాత, ఉపయోగించిన వాటిని ఒక బకెట్ నీటిలో పారవేయండి. మిగిలిపోయిన నిప్పురవ్వలు మండకుండా నిరోధించండి.
7. ఒకేసారి ఒక పటాకులు వెలిగించండి. ఊహించని పేలుళ్లను నివారించడానికి అనేక బాణసంచాలను ఒకేసారి వెలిగించడం మానుకోండి.
8. సురక్షితమైన దూరానిన నిర్వమించండి. పటాకులను వెలిగించిన తర్వాతగాయాలను నివారించడానికి దాని నుంచి సురక్షితమైన దూరంలో నిలబడండి.
9. గాలి దిశను తనిఖీ చేయండి... పటాకలు ఇళ్ల లేదా వ్యక్తుల వైపు వీచకుండా నిరోధించడానికి గాలి దిశను పరిగణలోకి తీసుకునేటప్పుడు వాటిని కాల్చండి.

- చేయకూడనివి...

1. ఇంటిలోపల పటాకులు వెలిగించవద్దు
2. వదులుగా లేదా ప్రవహించే దుస్తులను ధరించవద్దు
3. మండే పదార్థాల దగ్గర పటాకులను ఉపయోగించవద్దు
4. కాల్చని పటాకులను మళ్లీ వెలిగించవద్దు
5. ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లను నిరోధించవద్దు
6. కొవ్వొత్తులను లేదా దియాలను గమనించకుండా ఉంచవద్దు
7. కాలిన గాయాలు లేదా గాయాలు విస్మరించవద్దు

- బాణసంచాల విక్రయాల కోసం వచ్చిన ధరఖాస్తులు...

జిల్లాలో బాణసంచాల విక్రయాల కోసం ఇప్పటి వరకు అశ్వారావుపేటలో 17 మంది ధరఖాస్తు చేసుకున్నారు. కొత్తగూడెంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ పరిధిలో ఒక్క ధరఖాస్తు కూడా ఇంకా రాలేదు. ఇల్లెందులో 34 మంది, పినపాకలో ఒకటి, మణుగూరులో 16, కొత్తగూడెంలో 66, భద్రాచలంలో 18 చొప్పున ధరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

## ఘనంగా ముగిసిన హనుమాన్ ఛాలీసా

### - పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని



**చుంచుపల్లి, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:** హనుమత్సేవాసమితి, మాస్టర్ ఈకే సేవాసమితి ఆధ్వర్యంలో ఈకే విద్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన హనుమాన్‌ఛాలీసా పారాయనం



ఘనంగా ముగిసింది. సుమారు వెయ్యి మంది భక్తులతో ఉదయం 5 గంటల నుంచి మద్యాహ్నం 3 గంటల వరకు జరిగింది. భక్తులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ప్రసాద వితరణ జరిగింది. హనుమత్ ఉపాసకులు చిరంజీవిరావు, రవిచంద్ర, చలం, రవికాంత్,



రామచంద్రారావు, హనుమంతరావులు నిర్వహించారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అన్ని ప్రాంతాల ప్రజలు ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని అన్నారు. అనంతరం డీఎస్పీ రెహమాన్ పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సాబీర్‌పాషా, జీవీకే మనోహర్, నాగ సీతారాములు, రంగా కిరణ్, శివరాంజీ, శివరామకృష్ణ, డాక్టర్ విజయకుమార్, సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## బెటాలియన్ పోలీసుల నిరసన



**లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:** మండలంలోని చాతకొండ ఆరవ బెటాలియన్ పోలీసులు కుటుంబ సభ్యులు నిన్న చేపట్టిన నిరసన ర్యాలీలో పాల్గొన్న ఐదుగురు కానిస్టేబుళ్లపై సస్పెన్షన్ వేటు వేశారు. వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని ఆరో బెటాలియన్ కమాండెంట్‌కు వినతి పత్రం అందించారు. సస్పెన్షన్‌కు నిరసనగా నిరసనగా చాతకొండ 6వ బెటాలియన్ ఎదుట బెటాలియన్ పోలీసులు ధర్నా చేపట్టారు. నిన్న రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన నిరసనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 39 మందిపై సస్పెన్షన్ వేటుని ఎత్తివేయాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా 9900 మంది స్వచ్ఛందంగా రాజీనామా చేస్తామని అన్నారు.




### చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## పూర్వ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం



**చండ్రుగొండ, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:** మండలంలోని అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1979-2020లో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా జరిగింది. పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈసందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. విశ్రాంత హెచ్‌ఎంలు పాల్గొన్నారు. పూర్వ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం అన్నపురెడ్డిపల్లి సభ్యులు షేక్ బురాన్ ఆధ్వర్యంలో జరిగింది. నాటి రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండటం తమకు గర్వకారణంగా ఉందన్నారు. 47 ఏళ్ల తర్వాత కూడా తమను గుర్తించుకొని సత్కరించడం ఎంతో సంతోషం కలిగిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బురాన్, సుగ్గల నరసింహారావు, జంగాల శ్రీను, రాజబాబు, దయాకర్‌రెడ్డి, వనమా శ్రీను, దోసపాటి రాంబాబు, వెచ్చ రాంప్రసాద్, కొత్తగుండ్ల సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు సౌకర్యాలు కల్పించాలి




**చండ్రుగొండ, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:** స్వతంత్ర్య సమరయోధులకు ఇచ్చిన విధంగానే తెలంగాణ ఉద్యమకారులకు కూడా సౌకర్యాలు కల్పించాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు డిమాండ్ చేశారు. చంద్రుగొండలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఉమర్ మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు సమ న్యాయం చేయాలని, సమరయోధులకు ఇచ్చిన విధంగానే పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరికోటి వెంకట్రావ్, కొండపనేని సత్యనారాయణ, బద్దం వెంకన్న, బానోత్ బద్రు, గుగులోత్ కిషన్, తేజావత్ భీముడు పాల్గొన్నారు.

## గోర్‌బోలి భాషను అధికారభాషగా గుర్తించాలి

**లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:** గోర్‌బోలి బాషను భారత రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో చేర్చి అధికార భాషగా గుర్తించాలని, ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వా నికి ప్రతిపాదన పంపాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్‌నాయక్ అన్నారు. మండలం లోని సీతారాంపురం గ్రామంలో జరిగిన సమావే శంలో మాట్లాడారు. ట్రైబల్ అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేసి జీవోనంబర్ 3వ స్థానంలో కొత్త జీవో తీసుకురావాలని, ఏజెన్సీలో చేపట్టే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు వంద శాతం గిరిజనులతోనే భర్తీ చేయాలని అన్నారు.



ఈ కార్యక్రమంలో మోహన్ నాయక్, రాములు నా యక్, జగదీష్ నాయక్, నాగ, బర్మావత్ లాల్ సిం గ్, భద్రు, శంకర్ నాయక్, కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

# న్యాయం చేయండని అడిగితే... సస్పెండ్ చేస్తారా...!!

**- తమకు జరిగిన అన్యాయంపై కుటుంబ సభ్యులు నిరసన తెలిపితే మాకు శిక్ష వేస్తారా**

**- చాతకొండ 6వ బెటాలియన్‌లో ఐదుగురు కానిస్టేబుళ్ల సస్పెండ్**

**- విధుల్లో తీసుకోవాలని సిబ్బంది ధర్నా**

**- కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ**



*కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:*

"బెటాలియన్‌లో విధులు నిర్వహించే కిందిస్థాయి సిబ్బందితో వెట్టిచాకిరి చేయిస్తున్నారని, తమ భర్తలకు సెలవులు కూడా ఇవ్వకుండా అవిశ్రాంతంగా పనులు చేయించుకుంటున్నారని, అందరికీ ఒకే న్యాయం, ఒకే రూల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బెటాలియన్ పోలీసుల భార్యలు, కుటుంబ సభ్యులు నిరసన బాట పట్టారు. ఇందులో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారిపై పోలీసుల భార్యలు, కుటుంబ సభ్యులు బైఠాయించి తమ నిరసన తెలిపారు. ఒకే పరీక్ష, ఒకే యూనీఫాం, ఒకే పోలీస్ అనే నినాదంతో వారు నిరసనకు దిగారు. అయితే ఈ నిరసనలో ఐదుగురు కానిస్టేబుళ్లు పాల్గొన్నారంటూ కారణం చూపిస్తూ ఉన్నతాధికారులు వారిని సస్పెండ్ చేశారు. దీంతో ఆందోళన మరింత ఉధృతమవుతోంది. ఈ విషయం తెలిసిన బెటాలియన్ సిబ్బంది అందరూ మూకుమ్మడిగా కదిలారు. తమకు జరుగుతున్న అన్యాయంపై నిలదీశారు. అకారణంగా సస్పెండ్ చేయడం సరికాదని, వెంటనే విధుల్లో తీసుకోవాలంటూ ధర్నాకు దిగారు. మండలంలోని లక్ష్మీదేవిపల్లి చాతకొండ 6వ బెటాలియన్‌లో ఆదివారం కానిస్టేబుళ్లు బెటాలియన్ ఎదుట బైఠాయించారు. తమకు న్యాయం చేయాలంటూ నిరసన తెలిపారు.

– చాతకొండ 6వ బెటాలియన్‌లో ఐదుగురు కానిస్టేబుళ్ల సస్పెండ్

చాతకొండ 6వ బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తున్న ఐదుగురు కానిస్టేబుళ్లు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారని అధికారులు సస్పెండ్ చేశారు. దీంతో మిగిలిన వారంతా ధర్నాకు దిగారు. సస్పెండ్ చేసిన వారందరినీ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారు నిరసన తెలిపారు. బెటాలియన్‌లో పనిచేస్తున్న భూషణ్‌రావు (పీసీ 556), పులిరాజు (పీసీ 147), వెంకటేష్ (పీసీ 568), నయీం (హెచ్‌సీ185), రవికిరణ్ (హెచ్‌సీ 547)లను సస్పెండ్ చేసినట్లు టీజీఎస్పీ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో అందరూ దీనిని ఖండించారు. వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని లేదంటే తామంతా మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి బెటాలియన్‌లో సిబ్బంది అందరూ కొవ్వొత్తులు వెలిగించి తమ నిరసన తెలిపారు.

## పాల్వంచలో సైకిల్ ర్యాలీ



*పాల్వంచ క్రైం, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:*

పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పాల్వంచ సబ్ డివిజన్ పోలీసులు సైకిల్ ర్యాలీ చేశారు. పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్ ఈ ర్యాలీని ప్రారంభించారు. సీఐలు, ఎస్సైలతో కలిసి సైకిల్ తొక్కుతు ర్యాలీలో పాల్గొన్నారు. పాల్వంచ ప్రధాన వీధుల్లో ఈ ర్యాలీ జరిగింది.



## సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి



*పాల్వంచ టౌన్, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సభ్యత్వ సమీక్షా సమావేశం అసెంబ్లీ కన్వీనర్ తిమ్మిరి నరేంద్రబాబు అధ్యక్షతన పాల్వంచ పట్టణంలోని లేక్ వ్యూ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. అసెంబ్లీ సభ్యత్వ ఇంచార్జి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, స్టేట్ లోకల్‌బాడీ ఎలక్షన్ కో ఆర్డినేటర్ కమిటీ మెంబర్ తాండ్ర వినోద్‌రావు, ఐకార్ మెంబర్, బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు. అసెంబ్లీ సభ్యత్వ ఇంచార్జి కొండపల్లి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ... అసెంబ్లీలో ఇప్పటి వరకు సభ్యత్వ నమోదు విజయవంతంగా చేసిన సందర్భంగా కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. అదే విధంగా ఇంకా ఎక్కువ మొత్తంలో సభ్యత్వాలు చేయాలని అన్నారు. జిల్లాలోనే ఈ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎక్కువ సభ్యత్వాలను నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీకే మనోహర్, జల్లారపు శ్రీనివాస్, వంశీ, బుడగం రవి, యడ్లపల్లి శ్రీనివాస్, సీతారాం నాయక్‌లు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు





*పాల్వంచ టౌన్, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:*

మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి అమ్మవారిని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఉదయం నుంచే జిల్లా నలుమూలలతో పాటు ఇతర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ సిబ్బంది, అధికారులు భక్తులకు కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పుల్లయ్య మృతి...



*చింతకాని అక్టోబర్ 27, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమ్మినేని పుల్లయ్య ఆదివారం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న పుల్లయ్య మృతి చెందడం జరిగిందని కుటుంబీకులు తెలిపారు. పుల్లయ్య మృతి పట్ల ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సంతాపం తెలిపారు. వారి భౌతిక దేహానికి పూలమాలలేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో ఖమ్మం ఏఎంసీ మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మడపల్లి భాస్కర్ గౌడ్ నాయకులు బచ్చలకూర నాగరాజు, నాగేశ్వరరావు, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## చిన్న మండవలో శ్రీరాం రాజగోపాల్ పూజలు...

*చింతకాని అక్టోబర్ 27, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని చిన్న మండవ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాల యంలో జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. శాసన సభ్యుడుగా పోటీ చేసిన క్రమంలో గెలిస్తే చిన్న మండవలో వెలిసిన మూడు నామాలు శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో మొక్కులు చెల్లించారు. ముందుగా ఎమ్మెల్యే కి మండల తెలుగుదేశం నాయకులుస్వాగతం పలకి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు మండల యువత తాళ్లూరు రాము చిన్న మండవ గ్రామ టిడిపి కార్యకర్తలు పర్సగాని గోపి, పర్సగాని తిరుపతిరావు, పర్సగాని వెంకటరాములు, పర్సగాని శ్రీకాంత్, మరీదు భాస్కరరావు, వంశీ, మందమణి, సీతంపేట గ్రామ శాఖ మేడ త్రివేణి, కిలారి తిరపయ్య, నాగుల్‌మీరా తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## సమస్యలు పరిష్కరించకుండా నాపై దుష్ప్రచారం చేస్తున్నారు

*పాల్వంచ టౌన్, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:*




పాల్వంచ మండలంలోని కేశవాపురం గ్రామానికి చెందిన బ్రహ్మసాని హరీష్ పెద్దమ్మతల్లి దేవస్థానం ఫంక్షన్ హాల్ 1ని 2023 డిసెంబర్‌లో వేలంపాట ద్వారా దక్కించుకున్నానని, పాట సమయంలో ఆరు నెలల అద్దె రూ.20,02,000 ముందుగానే చెల్లించానని, ఫంక్షన్ హాల్‌ను నడుపుతున్న క్రమంలో అక్కడ ఉన్న సమస్యల గురించి పలుమార్లు అధికారులకు తెలియజేసినా పట్టించుకోలని హరీష్ అన్నారు. పాల్వంచలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఎటువంటి స్పందన లేకపోవడంతోనే తాను కోర్టుకు వెళ్లాల్సి వచ్చిందని, హాలులో ఉన్న సమస్యల కారణంగా కోర్టులో ఉండగా నన్ను, నా పరువును సమాజంలో తప్పుడు సమాచారం ఇస్తూ నాపై ఈవో పలు పత్రికల్లో దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. నేను చెల్లించినటువంటి 2వ ఇన్‌స్టాల్‌మెంట్‌ను సమస్యలు తీరిస్తేనే చెల్లిస్తానని చెప్పినప్పటికీ కేవలం డబ్బులు చెల్లించండి సమస్యేలు తీర్చడానికి మా పరిధి కాదు అని జవాబిచ్చారు. నేను డబ్బులు చెల్లించడానికే ఇప్పటికే సిద్దంగా ఉన్నానని, కానీ ఉన్న సమస్యలు పరిష్కరించాలని, నాపై తప్పుడు ప్రచారం చేస్తున్న ఆలయ ఈవో తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయండి

*పాల్వంచ టౌన్, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:*



తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల నాయకులు డిమాండ్ చేశారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు ఆదివారం పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కన్వీనర్ మంజూర్, మసూద్‌లు మాట్లాడారు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఉద్యమకారులకు 250 గజాల స్థలం, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల నగదు, రూ. 25 వేలు పెన్షన్ ఇస్తామని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 25 శాతం వాటా కల్పించాలని, తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన జర్నలి స్టు లను ఉద్యమకారులుగా గుర్తించాలని, ఉద్యమకారుల కుటుంబాలకు ఉచిత వైద్యం, విద్య, రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. రవిగౌడ్, కేసరి రవీందర్, శ్రీనివాస్‌రెడ్డి, సుబ్బారావు, శ్రీపాద సత్యనారాయణ, బొల్లం భాస్కర్, గొడ్ల మోహన్‌రావు, సమీ, నాగేశ్వరరావు, కట్ట అయిలయ్య, వేల శ్రీను, గడ్డం సీతారాములు పాల్గొన్నారు.

## ర్త్రాష స్థాయి కబడ్డీ పోటీలకు నేరడ విద్యార్థి

*చింతకాని అక్టోబర్ 27, ప్రభాతవార్త:*



రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు మండల పరిధిలోని నేరడ గ్రామానికి గోగుల ప్రవీణ్ అనే విద్యార్థి ఎంపికయ్యారు. కొత్తగూడెంలో జరిగిన ఉమ్మడి జిల్లాల కబడ్డీ ఎంపిక పోటీల్లో నేరడ పాఠశాల విద్యార్థి గోగుల ప్రవీణ్ ఎంపిక కావటం విశేషం వచ్చే నవంబర్ నెల 2వ తేదీన మహబూబ్‌నగర్‌లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తారు. ప్రవీణ్ ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్ ఈర్ల భాగ్యలక్ష్మీ గ్రామస్తులు పలువురు అభినందించారు.

# నేడు చిన్న మునగాలలో సీపీఎం మండల మహాసభ

*కొణిజర్ల,అక్టోబర్ 27,, ప్రభాతవార్త :*



మండల పరిధిలో చిన్న మునగాల గ్రామంలో సీపీఎం 9వ మండల మహాసభను నేడు నిర్వహించ తలపెట్టినామని, ఈ మహాసభకు పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, స్దానిక కొణిజరన్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావులు ఆదివవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సీపీఐ (ఎం) 9వ మండల మహాసభను కొణిజర్ల మండలం, చిన్న మునగాల గ్రామంలో అమరజీవి ఇల్లందుల వెంకటేశ్వర్లు, ప్రతాపనేని లక్ష్మయ్య, లింగాల భూషణం ప్రాంగణంలో సోమవారం ఉదయం 10గంటల సమయం నుండి ప్రారంభమైన నిర్వహించబడుతున్నాయని, ఇట్టి మహాసభకు ముఖ్య అతిథిగా సీపీఐ ఎం తెలంగాన రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, లాయరున్న మందడపు శ్రీనివాసరావు, చింతనిప్పు వెంకట్, జిల్లా బార్ కౌన్సిల్ సెక్రటంరీ రమేష్, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇతర జిల్లా, రాష్ట్ర నాయకులతో పాటు మండలంలోని ఆయా గ్రామాల నుండి 5వందల మంది ప్రతినిధులు హాజరుతున్నారని, ఈ మహాసభల ద్వారా ప్రజలను సమాయత్తం చేసి భవిష్యత్ కార్యచరణతో పాటు, ప్రజా పోరాటాలను ఉధృతం చేసేందుకు తోడ్పడతాయని తెలిపి పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్న మునగాల గ్రామ కార్యదర్శి చింతనిప్పు నర్సింహారావు, సహాయ కార్యదర్శి కంపసాటి శివ, సభ్యులు చెరుకుమల్లి మోహన్‌రావు, కంపసాటి కరుణాకర్, పాపగంటి ఆశీర్వాదం, చెరఉకుమల్లి పరుషోత్తం, తాత నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకుల ఆకలి కేకలు

## దీపావళి పండుగ పూట పస్తులు తప్పవా...





*కామేపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:*

అటు జీతాలు రావు... ఇటు పర్మినెంట్ కాదు... అయినా "కక్కలేక.. మింగలేక" పస్తులతో తమ జీవితాలను వెల్లదీస్తున్నారు.ప్రభుత్వ జూని

యర్ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులు ఆకలి కేకలు పెడుతున్నారు.కనీసం దీపావళి పండుగ పూట కూడా వారి కుటుంబాలు పస్తులు ఉండాల్సిన పరిస్దితి నెలకొన్నది.జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పనిచేస్తున్న 61మంది పరిస్దితి ముందు "నూయ్యి వెనక గోయ్యి" అన్న చందంగా తయారైంది.అకాడమిక్ ఇయర్ ప్రారంభమై 5నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు వీరికి జీతాల రూపంలో నయా పైసా అందలేదు.వీరి పరిస్దితి "పేరు గొప్ప.. ఊరు దెబ్బ" అన్న చందంగా తయారైంది.చేస్తున్న ఉద్యోగం వదులుకోలేక వేరే ఉద్యోగం చేయలేక ఇంట్లో పూట గడవక హరి గోస పడుతున్నారు.ఒకరోజు తింటే మరో రోజు ఉపవాసం ఉంటూ తమ కుటుంబాలను నెట్టకొస్తున్నారు. ప్రతిరోజు వీరు విధులకు హాజరు కావాలంటే బస్సు చార్జీలు లేక తమ తమ ద్విచక్ర వాహనాల్లో పెట్రోల్ పోయించుకునేందుకు జేబులో చిల్లి గవ్వ లేక వారు పడుతున్న ఇబ్బందులు వర్ణతీతంగా ఉన్నాయి.ప్రభుత్వం స్పందించి వారికి తక్షణమే జీతాలు చెల్లించి ఆదుకోవాలని పలువురు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. హైకోర్టు తీర్పు మేరకు మినిమం టైం స్కేల్ ఎంటీఎస్ అమలు చేయాలి.

**– అతిథి అధ్యాపకుల రాష్ట్ర నేత ఎండి రషీద్...**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1,654మంది అతిథి అధ్యాపకులు పనిచేస్తున్నారని వారికి మినిమం టైం స్కేల్, ఎంటీఎస్ జడ్జిమెంట్‌ను అమలు చేయాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు ఎండి రషిద్ కోరారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ కుటుంబాలను ఆదుకోవాలని తక్షణమే పెండింగ్ వేతనాలను చెల్లించాలని ఆదివారం కోరారు.గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీని అమలు చేయాలని తాము రోడ్డున పడకుండా ఆదుకోవాలని తక్షణమే పర్మినెంట్ చేయాలని ఆయన ప్రభుత్వానికి, విద్యాశాఖాధికారులకు విజ్ఞప్తి చేశారు.

# పిఆర్‌సి బకాయిలు చెల్లించాలని డిప్యూటీ సిఎంకు ఎఐటియుసి వినతి



*బోనకల్, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

నేషనల్ హెల్త్ మిషన్‌లో పని చేస్తున్న ఉద్యోగులు గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సి వేతనాలు చెల్లించాలని ఆర్థిక శాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఎఐటియుసి విన్నవించింది. ఎఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు రెండో ఎఎన్‌ఎంలతో కలిసి కలకోట గ్రామంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 2022 సంవత్సరంలో జులై 1న ప్రకటించిన పిఆర్‌సి కారణంగా పెరిగిన జీతాలు డిసెంబర్ 1 నుంచి అమలు చేశారని, ఈ ఆరు నెలల కాలంలో పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సి బకాయిలు విడుదల చేయాలన్నారు. గత ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉన్నా తీవ్ర నిర్లక్ష్యం వహించిందన్నారు. ఎఐటియుసి ఆధ్వర్యంలో గతంలో పోరాటం చేసినప్పటికీ విడుదల చేస్తామని హామీ ఇచ్చారని రూ.29 కోట్లకు సంబంధించిన చెక్కులు కూడా తమకు చూపించారన్నారు. కానీ ఆచెక్కులు కూడా జమ చేయకుండా కాలయాపన చేస్తూ ఇబ్బంది పెట్టారని భట్టికి వివరించారు. భట్టి మాట్లాడుతూ ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి అంత ఆశాజనకంగా లేదని, కొంత సమయం తీసుకుని పిఆర్‌సి బకాయిలు విడుదల చేయడానికి ప్రయత్నిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 2వ ఎఎన్‌ఎం విజయలక్ష్మి, ఎఐటియుసి జిల్లా నాయకులు యంగల ఆనందరావు, సిపిఐ జిల్లా నాయకులు తూము రోషన్‌కుమార్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ నర్సిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం

*బోనకల్, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరోమారు ప్రశ్నించే గొంతుక ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని గెలిపించాలని కోరుతూ బోనకల్ మండలంలోని వివిధ పాఠశాలల్లో టిఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ గొంతుక శాసన మండలిలో ప్రశ్నిస్తున్న ఉపాధ్యాయ పక్షపాతి ప్రభుత్వ విద్యారంగ శ్రేయాభిలాషి, సబండ వర్గాల సమస్యలను ప్రశ్నించి సమస్యల పరిష్కారంలో ముందు వరుసలో నిలబడుతున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సింహారెడ్డిని అత్యధికమెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సద్దాబాబు, చిన్నరంగారావు, పి.గోపాల రావు, రామారావు, కె.లక్ష్మణ్ రావు, నాగేందర్, జి.శ్రీనివాసరావు, నర్సింహారావు, యం.శ్రీనివాసరావు, రాణి, జల్లా కోటయ్య, ఎం.నారాయణ, వీరన్న, వీరభద్ర స్వామి, బ్రహ్మం, నరసింహా చార్యులు, కె.సౌభాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కామేపల్లిలో సామాజిక తనిఖీ ప్రజావేదిక

*కామేపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10గంటలకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 15వ,సామాజిక తనిఖీ ప్రజావేదికను మండల స్థాయిలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జి.రవీందర్ ఆదివారం తెలిపారు.ఏప్రిల్ 1, 2023 నుండి మార్చి 31, 2024వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందం ఈ నెల 14 నుండి 27వ తేదీ,వరకు నిర్వహించిన తుది నివేదికను ప్రజావేదికలో సమర్పించడం జరుగుతుందని తెలిపారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు,ఉపాధి హామీ కూలీలు ఈ ప్రజా వేదికలో పాల్గొనాలని ఆయన కోరారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# సమస్యలు పరిష్కరించాలని భట్టికి సిపిఐ వినతి



*బోనకల్, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో పలు సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఆదివారం మండల పర్యటనకు వచ్చిన భట్టికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ జిల్లా సభ్యులు తూము రోషన్ కుమార్‌లతో కలిసి వినతి పత్రం అందజేశారు. మండలకేంద్రంలోని ఆర్‌ఓబి బ్రిడ్జి విద్యుత్ దీపాలు లేకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, తక్షణమే విద్యుత్ దీపాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. బోనకల్ పంచాయతీ వద్ద ఆర్‌ఓబికి రింగ్ ఏర్పాటు చేయాలని, బోనకల్ బస్టాండ్, ఖమ్మం బస్టాండ్‌కు అనుసంధానం చేసేలా రైల్వేగేటు వద్ద అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరారు. పశువులు, మేకల సంత ఏర్పాటు చేసి మండల కురుమలకు, యాదవులకు, సంబంధిత వ్యాపారులకు ఆర్థిక తోడ్పాటు అందించాలని కోరారు. జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తెలంగాణ ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని అందజేయాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహారీ గోడను నిర్మించాలని, నిరుద్యోగ యువతకు మండల కేంద్రాల్లో టామ్‌కామ్ ద్వారా విదేశీ ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరారు. రాజకీయ పార్టీలకు మండల కేంద్రంలో స్థలాలను కేటాయించాలన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తక్షణమే మంజూరు చేయాలని కోరారు. చిరునోములలో 10వ వార్డులో సమస్య పరిష్కరించాలని, స్థంభాలు వేయించి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సిపిఐ గ్రామశాఖ కన్వీనర్ గుంపుల జయరాజ్ పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని భట్టికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, బ్రాహ్మణపల్లి, కలకోట శాఖా కార్యదర్శులు గుడిద కృష్ణ, యంగల పెద్ద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భాగం సేవా ఫౌండేషన్ ఆర్థిక సాయం

*బోనకల్, అక్టోబర్ 27, ప్రభాతవార్త*



చదువుల్లో చురుకుగా రాణిస్తూ ప్రతిభా పాటవాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులకు భాగం ఫౌండేషన్ ద్వారా ఆ సంస్థ స్థాపకులు, ఎన్ఆర్ఐ భాగం రాకేష్ నగదు ప్రోత్సహకాలు అందజేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా, కాకరవాయి గ్రామానికి చెందిన లంక జ్యోతి ఇంటర్ చదువుతోంది. చదువుల్లో అత్యంత ప్రతిభ కనబరుస్తూ ఒక వైపు ఇంటి పనుల్లో కుటుంబ సభ్యులకు సహకరిస్తూనే ఇంటర్‌లో 463/470 మార్కులు సాధించింది. తన మిత్రుల ద్వారా విద్యార్థి ప్రతిభను తెలుసుకున్న భాగం రాకేష్ విద్యార్థినిని అభినందిస్తూ రూ.10వేల నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఉద్దేశించి మాట్లాడుతఊ ఆశయాలకు అనుగుణంగా ధృఢ సంకల్పంతో చదువుతు లక్ష్యసాధన వైపు అడుగులు వేయాలన్నారు. చదువుల్లో రాణించే పేద విద్యార్థులకు భాగం ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. నగదు ప్రోత్సహాకాన్ని అందజేసిన సేవా ఫౌండేషన్ సభ్యులకు విద్యార్థిని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# సమిష్టిగా పనిచేద్దాం... అత్యధిక సభ్యత్వాలు చేద్దాం

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్**

కొత్తగూడెం, అక్టోబర్ 27 - ప్రభాతవార్త: బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సమిష్టిగా పనిచేసి అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయాలని జిల్లా బీజేపీ అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ అన్నారు. బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు 2024 కార్యక్రమంకు సంబంధించి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన జిల్లాలో బీజేపీ సభ్యత్వాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని అన్నారు. మిగిలిన రాజకీయ పార్టీల లాగా రకరకాల ఆశలు చూపి సభ్యత్వ నమోదు



బీజేపీ పార్టీ చేయదు అని, దేశంలో నరేంద్ర మోదీ అన్ని రాష్ట్రాల్లో పార్టీలకు అతీతంగా ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న మోదీని ప్రపంచమే ఈ రోజు మెచ్చుకుంటుందని అన్నారు. సభ్యత్వ నమోదులో పూర్తి ఏజెన్సీ, అటవీ ప్రాంతం జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అనుకున్న స్థాయిలో పార్టీ సభ్యత్వ నమోదు కావడం వెనుక బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తల సమష్టి కృషి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంజా ధర్మ, కొదమసింహం పాండురంగాచార్యులు, ఆకుల నాగేశ్వరరావు గౌడ్, శ్రీనివాస్, నోముల రమేష్, గొడుగు శ్రీధర్, భూక్యా రాజేష్ నాయక్, మాలోత్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఉద్యోగికి యూనియన్ అండగా ఉంటుంది

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:



కొత్తగూడెం సహకార సంఘం కార్యాలయంలో జిల్లా సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లంకా నరసింహారావు మాట్లాడుతూ... సహకార సంఘాల్లో పనిచేసే ప్రతీ ఉద్యోగికి అన్ని రకాలుగా జిల్లా యూనియన్ అండగా ఉంటుందని, ధాన్యం సేకరణ కేంద్రాల నిర్వహణలో సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను జిల్లా అధికారులకు తెలియజేస్తూ వాటిని పరిష్కరించడానికి యూనియన్ పూర్తి సహకారం అందిస్తుందన్నారు.

## ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు జయప్రదం చేయండి

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:



ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ వేడుకలు జిల్లా మొత్తం ఘనంగా జరపాలని జిల్లా గౌరవ అధ్యక్షుడు సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా విజ్ఞప్తి చేశారు. ఆదివారం శేషగిరి భవన్‌లో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగింది. స్వాతంత్య్ర ఉద్యమంలో ఏఐటీయూసీ కీలకపాత్ర పోషించిన చరిత్ర ఘనమైందని ఏఐటీయూసీ లాల లజపతిరాయ్, నెహ్రూ, వీవీ గిరి, సుభాష్‌చంద్రబోస్, సరోజిని దేవి, భగత్‌సింగ్, డాంగే, ఇంద్రజిత్ గుప్తా, బర్దన్, గురుదాస్ దాస్ గుప్తా, లాంటి గొప్ప వారు ఏఐటీయూసీలో నాయకత్వం వహించారని అన్నారు. నరాటి ప్రసాద్, కదారి వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, సలిగంటి శ్రీనివాస్, వట్టికొండ మల్లికార్జున్‌రావు, యూసుఫ్, గోనె మణి, విజయలక్ష్మీ, మల్లికార్జున్‌లు పాల్గొన్నారు.

## రామవరం ఖబరస్తాన్, ఈద్గా అధ్యక్షుడిగా ఫహీమ్‌దాదా

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:



రామవరంలోని 5 మసీదులు జామా మసీద్, మదీనా మజీద్, జంజం మజీద్ ఆలీ, కలిసి ఖబరస్తాన్, ఈద్గా 25 మందితో కమిటీని ఎంచుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షులుగా ఎసేకే ఫహీం దాదాను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఫహీం మాట్లాడుతూ... భవిష్యత్తులో కబరస్తాన్, ఈద్గాను మరింత అభివృద్ధి చేసే విధంగా ఈ కమిటీ పనిచేస్తుందని అన్నారు. సాయంత్రం వేళల్లో ఖబరస్తాన్, ఈద్గా రోడ్‌లో స్ట్రీట్ లైట్లు, పోల్స్, ఇంకా సమస్యలు ఏదైతే ఉన్నాయో కమిటీ సభ్యులతో కలిసి సమస్యలు పరిష్కరిస్తామని ఆయన అన్నారు. జనరల్ సెక్రటరీ రసూల్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ షమీయుద్దీన్, ఉస్మాన్, జావీద్, మరో 20 మందితో ఈ కమిటీని ఎన్నుకున్నారు. ఖాసీం ఖురేషి, అజ్మత్ పాషా, ఉస్మాన్, జాకీర్, సత్తార్, అంకుష్, మక్బూల్, ఖయ్యూం, హనీఫ్, జలీల్, అజీజ్, జానీపాషా పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 27 - ప్రభాతవార్త: ఈ నెల 28వ తేదీన సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## నేడు మునగ, వెదురు సాగులపై అవగాహన సదస్సు

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త: మండల పరిధిలోని నారాయణపురం రైతు వేదికలో నేడు రైతులకు మునగ సాగు, వెదురు సాగులపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని నారాయణపురం, గుమ్మడవల్లి, కోయరంగాపురం, బచ్చువారిగూడెం, మల్లాయిగూడెం గ్రామ పంచాయతీలలోని రైతులు సోమవారం ఉదయం నారాయణపురం రైతువేదికలో ఉదయం 10గంటలకు జరుగు ఈ అవగాహన సదస్సుకు హాజరు కావాలని రైతులు అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఫిట్టర్ ట్రైనీ పోస్టుల భర్తీ కోసం అంతర్గత అభ్యర్థులకు రాత పరీక్ష

**- పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జీఎంలు**

కొత్తగూడెం, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:



సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న ఫిట్టర్ (ట్రైనీ) కేటగిరి 1 పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేసేందుకు ఆదివారం స్థానిక మహిళా డిగ్రీ, పీజీ కాలేజీలో రాత పరీక్ష నిర్వహించారు. 123 ఖాళీలకు గాను అర్హులైన 62 మంది అభ్యర్థులకు హాల్ టిక్కెట్లు జారీ చేయగా 46 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో సీసీ కెమెరాల నిఘా మధ్య నిర్వహించడం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కాలేజీలో జరిగిన ఈ పరీక్షను జీఎంలు సామ్యూల్ సుధాకర్, జీఎం విజిలెన్స్ ప్రసాదరావు, ఈజీఎం వేణుగోపాల్‌రావు, ప్రకాశరావు, షకీర్ మొహినుద్దీన్, పీవీఎస్ శాస్త్రీ, డీవైపీఎంలు నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి చేరిన నూతలపాటి

చింతకాని అక్టోబర్ 27, ప్రభాతవార్త:



టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నూతలపాటి వెంకటేశ్వరరావు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు. బోనకల్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనకు విచ్చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నూతలపాటి వెంకటేశ్వరరావు తన అనుచరులతో కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంలో భట్టి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ చల్లా అచ్చయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

## గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విద్యుత్, పారిశుధ్యం చేపట్టండి

**- దీపావళి పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగించవద్దు**

**- స్మశానవాటికలో పారిశుధ్యం, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయండి**

**- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని**

కొత్తగూడెం, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:



దీపావళి పండుగ పర్వదినం సందర్భంగా కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, గ్రామాలను విద్యుత్ సౌకర్యంతో పాటు పారిశుధ్య నిర్వహణ విస్తృతంగా చేపట్టాలని, స్మశానవాటికలో పారిశుధ్యం చేపట్టాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రభుత్వ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం మున్సిపల్, పంచాయతీ, అగ్ని మాపక శాఖా అధికారులకు ఫోన్ ద్వారా తగు సూచనలు చేశారు. ప్రతీ బస్తీలో, గ్రామంలో మరమ్మతులకు గురైన విద్యుత్ దీపాలను గుర్తించి తక్షణమే పునరుద్ధరణ చేయాలని అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ ప్రధాన రహదారిలో విద్యుత్ దీపాలు, సెంటర్ లైటింగ్ విధానాన్ని సరిచేయాలని, ప్రధాన రహదారిలో గ్రామాల్లో విద్యుత్ దీపాలు సరిచేయాలని అన్నారు. అదే విధంగా మృతుల కుటుంబాలు పెద్దల పండుగ నిర్వహించుకునేందుకు వందలాదిగా స్మశాన వాటికలు వెళతారని, స్మశానవాటికలు శుభ్రం చేసి విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు.

## ఆలయ వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త: మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 3వ వార్షికోత్సవ వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వార్షికోత్సవ వేడుకలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె దంపతులను ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. భక్తులు పలువురు వార్షికోత్సవ వేడుకలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



## డీఏ ప్రకటించడంపై ఉద్యోగుల హర్షం

### -ఖమ్మంలో భట్టిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగ జేఏసీ నేతలు

ఖమ్మం అక్టోబర్ 27 (ప్రభాతవార్త):

క్లిష్ట సమయంలో సైతం ఉద్యోగులపై మమకారంతో డిఏ ప్రకటించినందుకు గాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకు ఉద్యోగ సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఖమ్మం పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్రజాభవన్ క్యాంప్ కార్యాలయంలో ఉద్యోగ సంఘాల నేతలు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సత్కరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా ఉద్యోగుల గురించి ఆలోచించిన ప్రభుత్వం నిజంగా ఉద్యోగ పక్షపాతి అని అన్నారు. ఆర్థిక మంత్రిగా ఉద్యోగుల బాగోగులు ఆలోచించి డిఏ ప్రకటించడం ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నది సాహస సోపేపేత నిర్ణయమని నేతలు పేర్కొన్నారు. ఇందుకు రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు మారం జగదీశ్వర్ సైతం హర్షం వ్యక్తం చేశారాన్నారు. అలాగే నవంబర్ 3వ తేదీన ఖమ్మంలో జరిగే సకల ఉద్యోగుల సమ్మేళనం, వనసమారాధన కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ వైస్ చైర్మన్ దేవరకొండ సైదులు, టీజీఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్‌జీఓస్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, జడ్‌ఎస్ జయపాల్, విజయకుమార్, గంగవరపు బాలకృష్ణ, కొమరగిరి దుర్గాప్రసాద్, తాల్లూరి శ్రీకాంత్, ఎర్రా రమేష్, ఆంజనేయులు, పెద్దినేని రాధాకృష్ణ, సగ్గుర్తి ప్రకాశరావు, రుక్మారావు, శంకర్, అస్లాం, మట్టా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

-ఉద్యోగులంతా మా కుటుంబసభ్యులే...

రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఉద్యోగి యోగక్షేమాలు చూడటం మా ప్రభుత్వ బాధ్యత అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులందరూ మా కుటుంబ సభ్యులని అన్నారు. కేవలం డిఏలే కాకుండా ప్రతీ సమస్యను పరిష్కరిస్తామన్నారు.



## బోడా వీరన్నకు సన్మానం

ఖమ్మం అర్బన్ అక్టోబర్ 27 (ప్రభాతవార్త):

ఖమ్మం నగర పాలక సంస్థ 60వ డివిజన్ పరిధిలోని మల్లె మడుగు డబుల్ బెడ్రూమ్‌లకు నూతనంగా ప్రెసిడెంట్‌గా ఎన్నికైన సీపీఐ నాయకులు బోడా వీరన్నకు ఆదివారం స్థానిక బీసీ కాలనీ వాసులు, ఖమ్మం నగరంలో ఇడ్లీ గరం యూనియన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా బోడా వీరన్నకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బోడా వీరన్న మునుముందు మరెన్నో పదవులు అధిరోహించాలని, బోడా వీరన్నకు మా అండదండలు ఎల్లప్పుడు ఉంటాయని ఇడ్లీ గరం బండ్ల యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, బీసీ కాలనీవాసి, సీపీఐ నాయకురాలు పోటు కళావతి, ఇడ్లీ గరం బండ్ల యూనియన్ నాయకులు కార్యదర్శి ఉప్పునూతల రామాచారి, సహాయ కార్యదర్శి ఆదెపు ఆనంద్, ఉపాధ్యక్షులు బోడా రమేష్, గౌరవ సలహాదారులు మోదుగు యోబు, కోశాధికారి భూక్యా రామకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి పాలపాటి శ్రీను, బొమ్మగాని వేణు, సుమన్, దేవిందర్, రాము, రాంబాబు, యాకుబ్, అర్జున్, రవి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## తిరుపమ్మకు నివాళులు అర్పించిన తోట రామారావు

ఖమ్మం అక్టోబర్ 27 (ప్రభాతవార్త):

స్థానిక ఖమ్మంలో 47 డివిజన్ మంచి కంటి నగర్‌లో బొక్కలగడ్డ ప్రాంతంలో నాగారపు సామ్రాజ్యం, కారపాకల తిరుపమ్మ ఆదివారం మరణించారు. మరణించిన కుటుంబానికి ఒక్కొక్కరి కుటుంబానికి మాజీ కార్పొరేటర్ తోట రామారావు రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు. అనంతరం భౌతికకాయాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో వరద వచ్చిన దగ్గర నుండి నేటి వరకు సుమారు 21 మంది చనిపోవడం జరిగిందని, వారు వరదలు వచ్చిన బాధ కారణంగా చనిపోవడం జరిగిందని అన్నారు. మరణించిన 21 కుటుంబాలకు ఇంటికి ఐదు లక్షలు చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల గోపాల్, ఎలక మధు రెడ్డి, గుంజ వెంకట్, పోరీల గోపి, గుంజ లింగమ్మ, గుంజా వెంకటమ్మ, తమ్మిశెట్టి రాములు తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ వర్కర్స్‌యూనియన్ మండల సమావేశం

రఘునాథపాలెం, అక్టోబర్ 27 - (ప్రభాతవార్త):

గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రఘునాథపాలెం మండల సమావేశం ఆదివారం రాజగోపాల్ అధ్యక్షతన రేగులచలక గ్రామంలో జరిగింది. యూనియన్ జిల్లా కార్యదర్శి పిట్టల మల్లయ్య మాట్లాడుతూ... గ్రామ పంచాయతీల్లో పనిచేసే సిబ్బందికి పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని, కేటగిరీల వారీగా అమలు చేయాలని, కనీస వేతనం రూ.18500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంచాయతీల్లో కొత్తగా వచ్చిన కార్యదర్శులు సిబ్బందిని ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాందాస్, బానోత్ మంగీలాల్, లింగయ్య, రాము, మధు, ఉపేందర్, వీరయ్యలు పాల్గొన్నారు.



## నేడు క్యాంపు కార్యాలయంలో పొంగులేటి జన్మదిన వేడుకలు

ఖమ్మం, అక్టోబర్ 27 - (ప్రభాతవార్త):

ఉమ్మడి ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్నారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో



తెలిపారు. ఉదయం 9 గంటలకు కేక్ కటింగ్ అనంతరం మెగా రక్తదాన శిబిరం ఉంటుందని అన్నారు. క్యాంపు కార్యాలయం నుంచి ప్రభుత్వ ఆస్పత్రి వరకు పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ కొనసాగుతుందని, అభిమానులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




## దీపావళి జ్ఞాన జ్యోతి వెలుగులు ప్రతీ ఇంట్లో వెలగాలి

ఖమ్మం అర్బన్, అక్టోబర్ 27 - (ప్రభాతవార్త):


దీపావళి పండుగను పురస్కరించుకొని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఖమ్మం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలోని వీడీవో కాలనీ, సహకార నగర్, రోడ్ నంబర్ 10,11,12లలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేశారు. గురువు తన జ్ఞానాగ్నితో శిష్యుల తలలో జ్ఞాన జ్యోతి వెలిగించి యోగ మార్గంలో నడిపిస్తాడని



అనుటకు గుర్తుగా దీపావళి రోజున ఇంట్లో దీపాలు వెలిగించాలని అలాగే శరీరం అంతటా విశ్వాన్ని నడిపే పరమాత్మ శక్తి ఉంది అనేందుకు గుర్తుగా ఇంటి బయట కూడా దీపావళి రోజు దీపాలు వెలిగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, సంజయ్; లక్ష్మణ్, జయలక్ష్మీ, అశ్విని, పార్వతి, నందకిషోర్, ప్రియ పాల్గొన్నారు.

## అభిమానం అంటే అంతే... తగ్గేదే లే...

ఖమ్మం, అక్టోబర్ 27 - (ప్రభాతవార్త):



అభిమానం అంటే ఏదైనా చేయాలని అనిపిస్తుంది... ఎదుటి వారిపైన మనం పెట్టుకున్న నమ్మకం, ప్రేమకు గుర్తుగా ఏదోఒకటి చేయాలని అనిపిస్తుంది. అసలు ఇప్పటి వరకు ఎవరూ చేయని విధంగా ఏదో ఒకటి కొత్తగా చేయాలని ఆలోచించి అందరి దృష్టిలో పడాలని చూస్తారు కొందరు.. అయితే తన అభిమానాన్ని ఎలా చూపించుకోవాలో అర్థంకాక ఓ యువకుడు తన ఛాతీపై మంత్రి పొంగులేటి చిత్రాన్ని టాటూ రూపంలో వేయించుకొని ఇప్పుడు అందరి దృష్టిని తనవైపు ఆకర్షించుకున్నాడు. ఖమ్మం నగరంలోని సంభానినగర్‌కు చెందిన బొర్లిని నాగరాజు యాదవ్ అనే పొంగులేటి అభిమాని తన ఛాతీపై పొంగులేటి టాటూ వేయించుకొని తన అభిమానాన్ని చాటుకున్నాడు.

## అభిమానాన్ని చాటుకున్నాడు. సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ఖమ్మం రూరల్, అక్టోబర్ 27 - (ప్రభాతవార్త):

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి సిఫార్సు మేరకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఖమ్మం రూరల్ మండలం, తిరుమలాయపాలెం మండలంలోని లబ్ధిదారులకు క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మద్దినేని బేబీ స్వర్ణకుమారిలు అందించారు. ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 37 మంది లబ్ధిదారులకు రూ.12,26,500 విలువ చేసే చెక్కులను, తిరుమలాయపాలెం మండలానికి చెందిన 12 మందికి రూ.6,04,500 విలువ చేసే చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో చావా శివరామకృష్ణ, కొప్పుల అశోక్, బోడా మంగీలాల్, మద్దులపల్లి ఏఎంసీ డైరెక్టర్లు కర్లపూడి భద్రకాళి, జడల నగేష్, పంతులు నాయక్, మద్ది కిషోర్‌రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, ప్రతాపనేని రఘు, తమ్మినేని నవీన్, చల్లా కృష్ణలు పాల్గొన్నారు.



# ఖాన్ కష్టానికి ఫలితం దక్కేనా

-కష్టకాలంలో పార్టీ బలోపేతానికి కృషి


-మైనార్టీలను ఐక్యం చేసిన మహ్మద్ ఖాన్

-కష్టకాలంలో జిల్లా వ్యాప్తంగా విస్తృత పర్యటన

-మైనార్టీ కోటాలో నామినేట్ పదవి ఇవ్వాలంటున్న మైనార్టీలు







బూర్గంపహాడ్ ప్రభాతవార్త: యువత రాజకీయాల్లోకి రావాలనే పిలుపుతో ఓ యువకుడు కాంగ్రెస్ పార్టీలో చేరాడు. సుమారు పది హేను సంవత్సరాలుగా పార్టీకి సేవలందిస్తున్నాడు. పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ కన్న తల్లిలాంటిదని అంటి పెట్టుకుని ముందుకు సాగుతున్నాడు. పార్టీ తరపున ఏ చిన్న కార్యక్రమం చేపట్టిన జిల్లా వ్యాప్తంగా విజయవంతానికి శక్తి వంచనా లేకుండా కృషి చేస్తున్నాడు. రోజుకో పార్టీ మారే నేటి రోజుల్లో పది హేను సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ సేవలందిస్తూ, కష్టపడిన ప్రతి ఒక్కరిని పార్టీ అధిష్టానం గుర్తిస్తుంది అనే నమ్మకంతో సాగుతున్న జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ ఖాన్‌పై వార్త ప్రత్యేక కథనం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నమ్మి పది హేను సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి మైనార్టీ నాయకులు మహ్మద్ ఖాన్ సేవలందిస్తున్నాడు. 2018లో జరిగిన ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఐదు నియోజకవర్గాలలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడంలో తనదైన కీలకపాత్ర పోషించారని చెప్పవచ్చు. కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచి పలువురు బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళారు. నాడు కాంగ్రెస్ అని చెప్పుకునే వాళ్లు కూడా లేని పరిస్థితి నెలకొంది. అధికార పార్టీ బీఆర్ఎస్‌కు బయపడి బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది. అలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ జెండా పట్టుకుని ధైర్యంగా నిలబడి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన ప్రతి ఆదేశానికి స్పందించి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా మహమ్మద్ ఖాన్ నిర్వహించారు. గల్లీ నుండి ఢిల్లీ దాకా కాంగ్రెస్ పార్టీ సమావేశలకు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేపట్టారు. రాహుల్ గాంధీతో పాటు నెల రోజుల వరకు ఆ జోడో యాత్రలో పాల్గొన్నారు. కరోనా కష్ట కాలంలో గోదావరి ముంపుకి ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో వారికి తన శక్తి మేరకు అండగా నిలిచి సహాయ సహకారాఉల అందించారు. కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పని చేసి, 2023లో జరిగిన ఎన్నికల్లో జిల్లాలో ఐదు నియోజకవర్గాల్లో పగలు, రాత్రి తిరిగి ముస్లిం మైనార్టీల ఓట్లుతో పాటు తన అనుచర గణం తన స్నేహితుల కుటుంబాల ఓట్లను కాంగ్రెస్ పార్టీకి వేసేలా అవగాహన కల్పించారు. మహ్మద్ ఖాన్ జిల్లాలో అధికారంఒలకి రావడానికి కారణమైన వారిలో తాను ఉండడం, రాష్ట్ర అధిష్టానం గుర్తించి మహ్మద్ ఖాన్‌కు నామినేట్ పదవి ఇవ్వాలని మైనార్టీలు, జిల్లా వ్యాప్తంగా ఆయన అభిమానులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# దీపావళి కానుకగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు

- యడవెల్లి అభివృద్ధికి రూ. 13 కోట్లు కేటాయింపు

- ప్రతి నిమిషం విలువైంది ఉరుకుల పరుగులతో అభివృద్ధి చేసుకుందాం

- పది సంవత్సరాలుగా మధిర అభివృద్ధికి నిధులు ఇవ్వని గత బిఆర్ఎస్ సర్కార్





ముదిగొండ అక్టోబర్ 27, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దీపావళి కానుకగా పేదలకు ఇందిరమ్మ ఇళ్ల చేసుకోడానిక ప్రజా ప్రభుత్వం 5 లక్షల రూపాయల సాయం అందించబోతుందనే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఆదివారం రాత్రి ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ పరిధిలోని ముదిగొండ మండలం యడవల్లి గ్రామంలో 8 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ యడవెల్లిలో కొలువైవున్న మన అందరి ఆరాధ్య దైవం యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో శుభంజరగాలని ప్రతి కార్యక్రమాన్ని ఇక్కడినుంచే తాను ప్రారంభిస్తానని చెప్పారు. నియోజకవర్గంలో చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఎన్నికల ప్రచారం ఈ దైవ సన్నిధినుంచే ప్రారంభించడం దేవుడి ఆశీస్సులు మీ అందరి దీవెనలతో విజయం సాధించానని వివరించారు. ఈ గ్రామ అభివృద్ధికి ఇప్పటికే 13 కోట్ల రూపాయలు కేటాయించానని యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అభివృద్ధి కొరకు రూ. 4.74 కోట్లు కేటాయించామన్నారు. యడవెల్లి గ్రామంనుంచి మాదాపూర్ కట్టలూర్ గ్రామానికి 8 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. గత పది ఏళ్లుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం వల్ల అనుకున్నంత అభివృద్ధి చేయలేకపోయామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మధిర నియోజకవర్గం అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు తీసుకువస్తున్నట్లు చెప్పారు. మధిర శాసనసభ్యుడిగా గెలిపించడంవల్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఉన్న నేను ప్రభుత్వంలో కీలకంగా ఉండటంవల్ల నిధులు తీసుకురాగలుగుతున్నానని వివరించారు. ఈ అయిదు సంవత్సరాలు ఒక్క నిమిషం కూడా వృదా చేయకుండా ఉరుకులపరుగులతో రాష్ట్రాన్ని నియోజకర్గాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. ఒక్క నిమిషం వృదా చేసిన అభివృద్ధిలో వెనకపడిపోతామన్న విషయాన్ని గ్రహించాలని ప్రజలకి విజ్ఞప్తి చేశారు.



## ఝాన్సీరెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

తొర్రూరు,అక్టోబర్ 27,ప్రభాతవార్త



ఇటీవల తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌లో వేదిక కూలిన ఘటనలో గాయపడి హైదరాబాదులో చికిత్స అనంతరం బంజారాహిల్స్ లోని ఆమె స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని ఆదివారం మండలంలోని ఉమ్డఇ వెలికట్ట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ సునీత రాజేందర్ ఆధ్వర్యంలో 60 మంది కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు పరామర్శించారు. అనంతరం వచ్చే నెల 6 నుండి 8 వరకు వెలికట్ట గ్రామంలో నిర్వహించే శ్రీ గణపతి, సుబ్రమణ్య, నవగ్రహ, నాగరాజ, శిలాధ్వజన ్తంభ సహిత శివాంజనేయస్వామి నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంకు రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకొని నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కా ంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ మాలమహానాడు ఆవిర్భావ దినోత్సవం

నెల్లికుదురు, అక్టోబర్ 27, ప్రభాతవార్త



మండల కేంద్రంలో 18వ జాతీయ మాలమహానాడు ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని జాతీయ మాలమహానాడు జాతీయ కార్యదర్శి అశోద బాస్కర్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరించి ఘనంగా ఆవిర్భావ దినోత్సవంను ఆదివారం నిర్వహించారు. అంతకు ముందు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాలమహానాడు నాయకులు జిల్లా, మండల, గ్రామ నాయకులు దాసరి యాకయ్య, మయ్య వెంకన్న, పత్తి దర్గయ్య, బాణాల సంజీవ, బూర్గుల రజిన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నెల్లికుదురు,అక్టోబర్ 27, ప్రభాతవార్త

అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన అలువాల రాజు కుటుంబానికి 2002..2003 విద్యా సంవత్సరం ఇంటర్మీడియేట్ బ్యాచ్ మృతుడు రాజు స్నేహితులు ఆదివారం రూ. 40వేల ఆర్థిక సహాయం అందచేసి, స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎం అశోక్, దేవులపల్లి సునీల్ కుమార్, అలువాల సైదులు, రాణి, బిస్మిల్లా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**ఇనుగుర్తిలో...**

ఇనుగుర్తి : మండల కేంద్రానికి చెందిన స్వాతి ఇటీవల మృతి చెందటంతో, మృతురాలు 10వ తరగతి 2021..2022 బ్యాచ్‌కు చెందిన బాల్య మిత్రులు మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించి, రూ. 10వేలు ఆర్థిక సహాయంతోపాటు 50కేజీల బియ్యాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరీ, లిఖిత, జోష్న, నాని, మహేష్, మణికంఠ, వెంకటేష్, భువన్ తదితరులు పాల్గొన్నారు.



## మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



**మేడిపల్లి, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో నవంబర్ 3న ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేడిపల్లి మండల ఇంచార్జీ కోటేష్ మహారాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 90శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, పీడిత ప్రజల ఆత్మగౌరవం, అధికారం కోసం, అగ్రకుల భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేయడానికి 2023మార్చి 15వ తేదిన ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. అణగారిన వర్గాల ప్రజలకు ఉచిత విద్య, వైద్యం ఉపాధి, భూమి అనే మౌళిక అంశాలు ఇక్కడం ఉండడం లేదని, వారి జీవితాలు మార్చడానికి ధర్మ సమాజ్ పార్టీ అనే రాజకీయ వేదిక ఏర్పడిందన్నారు. పార్టీ నిర్మాణం, సమీక్ష, భవిష్యత్ కార్యచరణ కోసం ధర్మ సమాజ్ పార్టీ మహా సమ్మేళనాన్ని నిర్వహించబోతుందని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు, అభిమానులు విధిగా ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి బాధ్యులు బాబు మహారాజ్, భీమారం బాధ్యులు అరవింద్ మహారాజ్, విజయ్, రాజు, గౌతమ్, సురేష్, గంగరాజం, వేణు, జగన్ తదితరులు పాల్గొన్నారు. .

## సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు పెంచాలి




**టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 27:**

సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ సెంటర్ ఇండియా(టీ యూసీఐ) ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు యాకుబ్ షావలి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఏరియాలోని టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఓసీలో ఆదివారం కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని ప్రాజెక్ట్ పీవో కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు 2017లో పెంచారని ఇప్పటివరకు కార్మికుల వేతనాలు పెంచాలేదని అన్నారు. గత ప్రభుత్వ పెంచుతామని అబద్దాలు చేప్తూ వచ్చిందని వారికి గుణపాఠం చెప్పామని అన్నారు. నూతన ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు కాలయాపన చేయకుండా తీర్చలాని సింగరేణిలో సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో టేకులపల్లి ఏరియా కార్యదర్శి జర్పుల సుందర్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న, ధ్రువకుమార్, యాకుబ్ పాషా, సైదులు, వేణు, రామ్‌కుమార్, వెంకటేశ్వర్లు, సత్యనారయణ, బాలు, నరేష్, రవి, రాజశేఖర్ పాల్గొన్నారు.

# అగ్రికల్చర్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డికి ఘన సన్మానం

**అడుగు అడుగున అపూర్వ స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు,అభిమానులు**

**ప్రజల మనిషి గోపాల్‌రెడ్డి రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్‌కు వన్నె తేవాలి...**


**ఎమ్మెల్యే కోరం కనయ్య**

**కామేపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:**

తెలంగాణ అగ్రికల్చర్ ఫార్మర్ వేల్ఫేర్ కమిషన్ డైరెక్టర్‌గా నియమితులైన టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డిని మండల కాంగ్రెస్‌కమిటి, గ్రామ కమిటిలు సంయుక్తంగా శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అగ్రికల్చర్ డైరెక్టర్‌గా నియమితులై తొలిసారి కామేపల్లి మండలం పాతలింగాల గ్రామంలో వారి నివాస గృహానికి విచ్చేయడంతో అపూర్వ స్వాగం పలికి ఘనంగా సన్మానించి మాట్లాడుతూ.... నిరంతరం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా రామింరెడ్డి కుటుంబం ఎదురు నిలిచి పనిచేస్తూ వచ్చిందని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకొని కామేపల్లి మండలాన్ని కాంగ్రెస్ కంచుకోటగా మార్చిందని తెలిపారు. అలాంటి కుటుంబానికి చెందిన గోపాల్‌రెడ్డికి తెలంగాణ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించడం శుభ పరిణామని అన్నారు. అలాంటి వ్యక్తిని తాను సన్మానించడం గొప్ప అవకాశంగా భావిస్తున్నానని



జి. గబ్రు నాయక్, సునీతలక్ష్మీనారాయణ, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, బానోత్ నర్సింహా నాయక్, దేవెండ్ల రామకృష్ణ, మాజీ ఎంపీపీలు జర్పుల లక్ష్మణ్ నాయక్, ఎం.







గోపాల్‌రెడ్డి సేవలను అభినందించారు. నిత్యం ప్రజా సమస్యల ఏజెండానే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు కదులుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న నేత రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి అని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గోపాల్‌రెడ్డి కోట మైసమ్మ దేవాలయంలో మొక్కులు చెల్లించుకొని కొత్త లింగాల క్రాసురోడ్డులోని మాజీ మంత్రి రామ్‌రెడ్డి వెంకట్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ర్యాలీగా పాత లింగాల చేరుకున్నారు. అనంతరం జరిగిన సన్మాన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తనకు పదవులు ముఖ్యం కాదని పార్టీ, పార్టీ కార్యకర్తలే ముఖ్యం అన్నారు. రైతులకు మరింతగా సేవలు అందించి అగ్రికల్చర్ డైరెక్టర్ పదవీకి వన్నెతెస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్‌రెడ్డి చరణ్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, డిసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోకవర్గ మహిళా నాయకురాలు బానోత్ సుజాత మంగీలాల్, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్‌రెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, సరిరాంనాయక్, జిల్లా నాయకులు మద్దినేని రమేష్‌బాబు, మండల బిసి సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అనురాధ, మండల నాయకులు చామంతుల విశ్వనాథం, బోడ రాజేష్, గుగులోత్ గోపి, గుండ్ల రమేష్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, నల్లమోతు లక్ష్మయ్య, అజ్మీర రాందాసు, కొర్ర రాములు, అజ్మీర శివ, ఆలోత్ శివ, భూక్యా సీతారాములు, భూక్యా శ్రీరాములు, మాలోత్ ప్రేమ్‌కుమార్, బావ్‌సింగ్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి భట్టు జగదీష్, ఎన్ఎస్‌యు మండల అధ్యక్షులు భట్టు దేవ్‌సింగ్ పాల్గొన్నారు.

## పద్మశాలీ సేవా సంఘం నూతన కార్యవర్గం

**రాయికల్, ప్రభాతవార్త**

పద్మశాలీ సేవా సంఘం హైస్కూల్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షునిగా కట్టెకోల భాస్కర్, కోశాధికారిగా దాసరి శ్రీనివాస్, ఉపాధ్యక్షునిగా మామిడాల నాగభూషణం, కార్యదర్శిగా అనుమల్ల వెంకటరమణలు ఎన్నికయ్యాడు. నూతనంగా ఎన్నికైన భాస్కర్ మాట్లాడుతూ సంఘ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఆన్లైన్ సర్వీసెస్ నూతన కమిటి ఎన్నిక



**టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 27:**

టేకులపల్లి మండలంలోని ఆన్లైన్ సర్వీసెస్ సొసైటి నూతన కమీటిని ఆదివారం టేకులపల్లి మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టేకులపల్లి ఆన్లైన్ సర్వీసెస్ సొసైటి కమీని సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సొసైటి అధ్యక్షుడిగా తోటకూరి సందీప్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా కటుకోజ్వాల సురేష్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా అన్నారపు సుధీర్, జాయింట్ సెక్రటరీ పాలిత్య జుమ్మిలాల్, కోశాధికారి రాయల కిషోర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు మాలోత్ సంతోష్, ధరావత్ సాయికృష్ణ, దేవేందర్, వినోద్‌కుమార్, సలహాదారులు కేశ వేణుగోపాల్, లీగల్ అడ్వైజర్ వెల్దండి రామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## హామాలీ కూలీ రేట్లు పెంచాలి



**టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 27:**

హమాలీ కూలీ రేట్లు పెంచాలని గత రెండు ధపాలుగా 2020-22లో సంవత్సరంలో రెండు సార్లు చర్చలు విఫలమయ్యాయని సీపీఐఎంల్ చంద్రన్న వర్గం నాయకులు, న్యూడెమాక్రసీ జిల్లా నాయకులు భూక్య హర్జ, బానోత్ ఊక్లా, సీపీఐ జిల్లా నాయకులు అన్నారు. టేకులపల్లి మండల కేంద్రంలో ఆదివారం హమాలీ కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం నిత్యవసర రేట్లు పెరుగుతున్న కారణంగా హమాలీ రేట్లు కూడా పెంచాలని పలు మార్లు వ్యాపారులతో చర్చలు చేసిన విఫలయ్యాయఅని అన్నారు. ఈ సంవత్సరం రేట్లు పెంచాలని డిమాండ్ చేసినప్పటికి చర్చలు విఫలం చేందాయని అన్నారు. కార్మికులకు 9శాతం పెంచె వరకు సమ్మె నిర్వహిస్తామన అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ ముఠా నాయకులు బోడ మంచా, బూక్య బాలాజీ, దళ్‌సింగ్, పీడీఎస్‌యూ, పీవైఎస్ నాయకులు నోముల భానుచందర్, న్యూడెమోక్రసీ నాయకులు నర్సింగ్, నాగేశ్వరరావు, శంకర్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన

**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణ ంలోని 21వ వార్డులోని మస్జీద్ ముజ్దలీఫా పక్కన గల ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థులకు వసుధ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో ఆస్పత్రి వైద్యులు పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలిచ్చారు. వసుధ ఆస్పత్రి వారు నిర్వహిస్తున్న హెల్త్ క్యాంప్‌ను స్థానిక యువజన నాయకులు సందర్శించి, వైద్యులు చేస్తున్న సేవలను కొనియాడుతూ వారి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ఎండి.మోసిన్, అజ్మల్, ఆరీఫ్, ఇమ్రాన్, రషత్, నవీద్, మోమిన్, ఇర్ఫాన్, హాఫిజ్ సుఫియాన్, అస్లాం, ఆఫ్ఫాన్, అద్నాన్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాశిరకం నిర్మాణాలతో " పల్లె దవాఖాణాలు "



**ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపం**
**తాపీ మేస్త్రీ అంతా తానై నిర్మిస్తున్న నిర్మాణాలు**
**నియోజకవర్గంలో రూ. 1 కోటి విలువైన దవాకాణాల నిర్మాణాలు**

*సత్తుపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*
మారుమూల గ్రామాలలో నివశిస్తున్న పల్లె ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే దృక్పథంతో ప్రభుత్వం గ్రామాల్లో నూతనంగా పల్లె దవాఖాణాల నిర్మాణాలు చేపట్టింది. మండల కేంద్రాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంకు ప్రతి చిన్న సమస్యకు వెళ్లాలన్నా పనులు మానుకొని వెళ్లాల్సి వస్తుందని, చిన్న చిన్న అనారోగ్య సమస్యలు వస్తే పల్లెల్లో ఉన్న ఈ పల్లె దవాఖాణాకు వచ్చి ఇక్కడ ఉన్న ఆరోగ్య సిబ్బందితో చూపించుకుంటారని ప్రభుత్వం మంజూరు చేసిన ఈ పల్లె దవాఖాణాల విషయంలో సంబంధిత కాంట్రాక్టర్ ఇష్టానుశారంగా నాణ్యతా ప్రమాణాలకు విరుద్ధంగా వీటిని నిర్మిస్తున్నారని ఆయా గ్రామాలకు చెందిన ప్రజల నుండి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సత్తుపల్లి నియోజకవర్గంలో రూ. 1 కో టి నిధులతో నాలుగు ప్రాంతాల్లో ఒకొక్కటి రూ. 25 లక్షల చొప్పున డిఎంఎఫ్‌టి నిధులతో వీటి నిర్మాణాలు సాగుతున్నాయి. ఇవి పధి కాలాల పాటు మంచిగా ఉండి ఈ పల్లె దవాఖాలకు వచ్చే ప్రజల ఆరోగ్యాలు కాపాడాల్సిన వీటిలో ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపం, వచ్చినా వీరు చుట్టపు చూపుగా అలా వచ్చి ఇలా వెళ్లిపోవడం మూలంగా ఈనిర్మాణాల్లో డొల్లతనం కనిపస్తుందని ( పజలు ఆరోపిస్తున్నారు.

**నియోజకవర్గంలో నాలుగు దవాఖాణాలు :**
సత్తుపల్లి నియోజకవర్గంలో 10 దవాఖాణాలు, సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండలాల్లో నాలుగు ప్రాంతాల్లో రూ. 1 కోటి డిఎంఎఫ్‌టి నిధులతో ప్రభుత్వం మంజూరు చేసింది. ఇవి మంజూరై దాదాపు ఏడాది కాలం కావొస్తున్నప్పటికీ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పట్టించుకోకపోవడం, టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు జాప్యం చేయడం మూలంగా కొన్ని చోట్ల పునాదులకే పరిమితం కాగా, మరి కొన్ని చోట్ల స్లాబ్ లెవల్‌కు రాగా, ఒక చోట పనులే ప్రారంభం కాలేదు.

జిల్లా కేంద్రమైన ఖమ్మంలో ఉండి పనులు పర్యవేక్షిస్తున్న ఇంజనీరింగ్ అధికారులు తీరు కాంట్రాక్టర్‌కు కలిసి వచ్చినట్టైె వీరు ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్న తీరు పట్ల విమర్శలు వస్తున్నాయి. ఈ నిర్మాణాల్లో అనుభవం లేని కాంట్రాక్టర్ సైతం తాపీ మేస్త్రికి అప్పగించడంతో కొన్ని చోట్ల తాపీ మేస్త్రి అంతా తానై నిర్మాణాలు చేపడుతున్నాడంటే ఈ పల్లె దవాఖాణాల తీరు ఎలా ఉందో ఇట్టే అర్ధమవుతుంది.

**నత్త నడక నడుస్తున్న దవాఖాణాలు :**
నియోజకవర్గంలో మంజూరైన పల్లె దవాఖణాల నిర్మాణ పనులు మొదలు పెట్టి నెలలు తరబడి గడుస్తున్నా ముందుకు సాగకుండా నత్తనడక నడుస్తున్నాయని వాటి నిర్మాణాల తీరుపై ప్రజల నుండి పలు విమర్శలు వస్తున్నాయి. సత్తుపల్లి మండలంలో రేజర్ల పల్లె దవాఖాణా, నెలలు తరబడి ముందుకు సాగకుండా పనునాదులకే పరిమితం కాగా, ఈ నిర్మాణాలలో నాణ్యత లోపించిన సిమెంటు, ఐరన్, ఇసుక తదితర సామాగ్రితో నిర్మాణాలు చేపడుతున్నారని వీటిని పట్టించుకునే నాధుడే లేరని ప్రజలు ఆరోపిస్తున్నారు. గంగారం పిహెచ్‌సిలో మీటింగ్ హాల్ నిర్మాణం ముందుకు సాగడం లేదని, అలాగే వేంసూరు మండలం కేజి మల్లేలలో పల్లె దవాఖాణా స్లాబ్ వేయడం జరిగింది. ఇక్కడ నిర్మాణాలకు సరైన వాటరింగ్ చేయట్లేదని మరియు మిగతా పనులు జరగడం లేదని ( పజల నుండి పలు ఆరోపణలు వస్తున్నాయి. పెనుబల్లి మండలం, కారాయిగూడెంలో పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఇంకా పనులు ప్రారంభించలేదని ఆరోపిస్తున్నారు. లంకా సాగర్ పిహెచ్‌సిలో మంజూరైన బాత్ రూమ్‌ల నిర్మాణాల విషయంలో, ఈ పల్లె దవాఖాణాల నిర్మాణాలో ఇంజనీరింగ్ అధికారులు ఎస్టిమిషన్‌లో పొందు పరిచిన విధంగా ఇసుక, సిమెంటు, స్టీలు, ఇసుక తదిర మెటీరియల్ క్వాలిటీ లేకుండా నాణ్యతా ప్రమాణాలకు విరుద్ధంగా కాంట్రాక్టర్లు మెటీరియల్స్‌ను ఉపయోగిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నాయి. వీటన్నిటికీ ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపమే కారణంగా ఆ శాఖ తీరుపై విమర్శలు వస్తున్నాయి. ఈ పల్లె దవాఖాణాల వార్తలు మరిన్ని రేపటి సంచికలోక వివరించనున్నాము.

**డీఈ వివరణ :**
పై గ్రామాల్లో నిర్మిస్తున్న పల్లె దవాఖాణాల నిర్మాణాల్లో నాణ్యత లేని మెటీరిల్స్‌ను వాడుతున్నారని, టిఎస్ఎంఐడిసి డిఇ విద్యా సాగర్ దృష్టికి ప్రభాత వార్త తీసుకెళ్లగా పరిశీలించి క్వాలిటీ మెటిరీయల్స్‌ను ఉపయోగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## డిప్యూటీ సిఎం చొరవతో

# - మధిరలో కొత్తగా ప్రభుత్వ ఐటీఐ ఏర్పాటు

***- ఐదు ట్రేడ్లు, 200 సీట్లు***
***- కొత్తగా ఐవోటీ స్మార్ట్ అగ్రికల్చర్ కోర్సు***
***- 21 పోస్టులు మంజూరుచేస్తూ ఉత్తర్వులు***
***- యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లక్ష్యంగా డిప్యూటీ సీఎం ఆలోచనలు***

*మధిర అక్టోబర్ 27, ప్రభాతవార్త :*
మధిర నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హట్‌గా మారుస్తానన్న హామీ మేరకు మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రభుత్వ ఐటీఐ ని మంజూరు చేయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు లేబర్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ అండ్ ఫ్యాక్టరీస్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఐటీఐ ఏర్పాటుకు పూర్తి స్థాయిలో అవసరమైన ఆర్థిక మౌలిక, బోధన అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది ని మంజూరు చేస్తూ ఈ ఉత్తర్వులను ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి సంజయ్‌కుమార్ విడుదల చేశారు. మధిరలో ఏర్పాటు కానున్న ఈ ఐటిఐ టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (టిటిఎల్) భాగస్వామ్యంతో కొత్త ఐటీఐ ఏర్పాటు కానున్నది. దీని ద్వారా ఈ ప్రాంత విద్యార్థుకు సాంకేతిక శిక్షణతో పాటు ఉపాధి కల్పనే లక్ష్యంగా టాటా గ్రూప్ ఆఫ్ కంపెనీ సాంకేతిక భాగస్వామ్యాన్ని జోడించడంతో మధిర నియోజకవర్గ యువతకు ఇదొక దిక్సూచిగా ఉపాధి అవకాశాలకు మార్గదర్శక దిక్సూచిగా మారనున్న దానికి చెప్పవచ్చు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్య, వైద్య రంగాలపై ప్రధాన దృష్టిని కేంద్రీకరిస్తూ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా క్షేత్రస్థాయి నుండి ఆలోచనలను ఆచరణలో పెట్టే దిశగా చర్యలకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో రాష్ట్రంలో సాంకేతిక విద్యపై దృష్టి సారించిన ప్రభుత్వం కొత్త ఐటీఐలకు అనుమతులు మంజూరు చేస్తున్నది. రంగారెడ్డి జిల్లాలో టాటా టెక్నాలజీస్ లిమటెడ్ (టీటీఎల్) భాగస్వామ్యంతో కొత్త ఐటీఐకి ఆమోదం లభించింది. ఈ క్రమంలోనే ఖమ్మం జిల్లాలో మధిర నియోజకవర్గంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏటా 200 మందికి ఐదు ట్రేడ్లలో నైపుణ్య శిక్షణ ఇచ్చేలా ఐటీఐ ఏర్పాటుకు అనుమతిస్తూ కార్మికశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీని నిర్మాణం కోసం రాష్ట్ర సర్కారు రూ 11.37 కోట్లు ఖర్చుచేయనుంది. భవన నిర్మాణం, తరగతి గదులు, యంత్ర సామత్రి, వరోక్షపు పుస్తకాలు, ఇతరాల కోసం రూ.10.31 కోట్లు శిక్షణ నిధి, ఇతర ఖర్చుల కోసం మిగిలిన సొమ్మును కేటాయించనుంది. కొత్త ఐటీఐలో ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, ఐవోటీ స్మార్ట్ అగ్రికల్చర్, ఫ్యాషన్ డిజైన్ టెక్నాలజీ, మెకానిక్ ఎలక్ట్రిక్, వెహికల్ కోర్సులు ఉన్నాయి. ఈ ఐటీఐలో శాశ్వత ప్రాతిపదికన ఒక ప్రిన్సిపల్ సహా వివిధ స్థాయిల శిక్షణ అధికారు, టెక్నికల్ అసిస్టెంట్, సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ ఇలా 21 పోస్టులు, పొరుగు సేవల కింద మరో ఐదు పోస్టులు మంజూరుయ్యాయి. కాగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ఐటీఐ నియోజకవర్గ పరిధిలో ఎక్కడ ఏర్పాటు చేయనున్నారు అనేది ఇంకా స్పష్టంగా వెల్లడిగా లేదు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గంలో త్వరలో ఐటిఐ ఏర్పాటుకు సంబంధించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసే అవకాశం ఉంది. నియోజకవర్గ అభివృద్ధితో పాటు ఈ ప్రాంత యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సిరిపురం సమీపంలోని ఎండపల్లి వద్ద ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు కార్యరూపం కల్పించిన డిప్యూటీ సీఎం ఈ క్రమంలోనే నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలలో సానుకూలతలను బట్టి చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు సాధ్యాసాధ్యులపై దృష్టి సారించినట్లు తెలిసింది. ఇప్పటికే ఆయన కలగా ఉన్న ఇందిరమ్మ డైరీని అంచలంచెలుగా విస్తరించే చర్యలను వేగవంతం చేస్తున్న ఆయన దీనిని మహిళా సాధికారత ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింనందుకు యోచిస్తున్నట్లు తెలిసింది.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## ప్రభాకర్‌రావును పరామర్శించిన మంత్రి తుమ్మల



*సత్తుపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*
సత్తుపల్లి నియోజకవర్గంలో సీనియర్ నాయుకులు, కొత్తూరు ప్రభాకర్‌రావుకు గత కొద్ది రోజుల నుండి అనారోగ్యం కారణంతో ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈవిషయం తెలిసిన రాష్ట్ర వ్యవసాయ, సహకారశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం సత్తుపల్లి పట్టణంలోని ఆయన నివాస గృహానికి వెళ్లి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావవు, తదితరులు ఉన్నారు. అలాగే మండలంలోని కాకర్ల పల్లి గ్రామానికి చెందిన కంచర్ల బాబూరావు ఇటీవల అనారోగ్యానికి గురవగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంత్రి తుమ్మల వెంట పువ్వాళ్ల ఉమ, కంచర్ల రమష్ తదితరులున్నారు.

## జామె మసీదు అధ్యక్ష, కార్యదర్శులను సన్మానించిన ఎమ్మెల్యే



*సత్తుపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*
సత్తుపల్లి పట్టణంలోని జామె మసీదు, మార్కెట్ మసీదు సదర్ ఎన్నికల్లో అధ్యక్ష, కార్యదర్శులుగా షేక్ . నాయక్ రసూల్, కమల్ పాషాలను ముస్లీంలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జామె మసీదులో కమిటీ కోసం గతకొన్ని రోజులుగా ముస్లీంల మధ్య ఉత్కంఠ కొనసాగింది. ఎట్టకేలకు గత రెండు రోజుల క్రితం ఈ నూతన కమిటీ ఏకగ్రీవం కావడంతో ముస్లీంలో నెలకొకన్న ఉత్కంఠకు తెర పడినట్లయింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జామె మసీదు నూతన అధ్యక్ష, కార్యదర్శులు షేక్. నాయక్ రసూల్, షేక్. కమల్ పాషాలను ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది. సత్తుపల్లిలోని ముస్లీం కుటుంబం సోదరులకు అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం సహకరిస్తుందని, త్వరలోనే షాదీఖానా పూర్తి చేసి ముస్లీంలకు అప్పగిస్తామని ఎమ్మెల్య దంపతులు ముస్లీంలకు హామీ ఇచ్చారు. ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులను ఈ సందర్భంగా శాలువాలతో సన్మానించి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ మౌలాలి, ఇతర ముస్లీం పెద్దలు హాజరైన వారిలో ఉన్నారు.

# కోట మైసమ్మ ఆలయం పై రాజకీయం చేస్తే సహించేది లేదు

## ఉసిరికాయలపల్లి గ్రామస్తులు

**కారేపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త :**

నిరాధారమైన ఆరోపణలు చేస్తూ వ్యక్తిగత ప్రయోజనాన్ని ఆశిస్తూ అందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని కోట మైసమ్మ ఆలయంపై రాజకీయం సహించేది లేదని ఉసిరికాయలపల్లి గ్రామస్తులు పలువురు అన్నారు. ఉసిరికాయలపల్లి గ్రామంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ... సింగరేణి మండలం, ఉసిరికాయలపల్లిలో గల శ్రీ కోట మైసమ్మ ఆలయం కోరుకున్న వారికి కొంగుబంగారంగా వెలసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాక సరిహద్దు 4,5జిల్లాల ప్రజలు





ఆలయానికి దర్శనార్థం వస్తారన్నారు. ఆలయ నిర్వహణ అభివృద్ధి పట్ల భక్తులు పూర్తి నమ్మకం సంతృప్తిగా ఉన్న కారణంగానే ప్రతి సంవత్సరం (దసరా) విజయదశమి రోజున 5రోజుల పాటు పెద్ద జాతర జరుగుతుందని తెలిపారు. లక్షలాది భక్తులు ఈ జాతరలో పాల్గొని వారి కోరికలను అమ్మవారికి విన్నవించుకుంటారు. అంతటి ప్రతిష్టాత్మకమైన దేవాలయంపై కొంత మంది కావాలని ఆలయంపై ఈ ఆలయం యొక్క భూమిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ వ్యక్తిగత ప్రయోజనం పొందడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ఆలయం పూర్తిగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలో పూర్తి పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వహణ పనులు జరుగుతుంది. ఈ ఆలయానికి ఒక కార్యనిర్వహణాధికారి అదేవిధంగా జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో అధికారులు



ఉంటారన్నారు. ఈ ఆలయం 2008సంవత్సరం నాటికి అప్పటి తహశీల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వో, రెవిన్యూ ల్యాండ్ సర్వేయర్ పర్యవేక్షణలో ఆనాటి సర్పంచ్, దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ వరంగల్, అసిస్టెంట్ కమిషనర్ ఖమ్మం, కార్యనిర్వహణాధికాంరి గ్రామస్తుల సమక్షంలో ఆయానికి సుమారు 8ఎకరాల భూమిని సరిహద్దులతో ప్రభుత్వానికి అప్పగించినట్లు తెలిపారు. ఇది పూర్తిగా పారదర్శకం, ఆనాటి నుండి ఈనాటి వరకు ఆలయం అన్ని



విభాగాలలో అభివృద్ధి సాధిస్తూ ఉన్నదది. నీటి సమస్య, విద్యుత్ సమస్యలను అధిగమిస్తూ అదే విధంగా సదుపాయూర్దం సత్రాలు, మూత్రశాలలు, ఇతరత్రా సదుపాయాలని సమకూరుస్తూ ఆలయం తెలంగానాలో మంచి గుర్తింపు తెచ్చుకఉందది. ఆలయానికి సమకూర్చే ప్రతి ఆదాయం ఆదాయ వనరులన్నీ పర్యవేక్షణలో నిర్వహిస్తారని పేర్కొన్నారు. కాగా కొంత మంది వ్యక్తులు, గ్రామస్తులు కానీ వ్యక్తులు ఈ ఆలయం పై దుష్ ప్రచారం చేయడం వలన ఊరికి, ఆలయానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. ఇదే పునరావృత్తం అయితే గ్రామస్తులుగా సహించేది లేదని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోట మైసమ్మ ఆలయం నిర్వహణపై వస్తున్న ఆరోపణల పై ఎఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పట్టాభి రామారావు మాట్లాడుతూ.... గత కొద్ది రోజులుగా కొంత మంది వ్యక్తులు వ్యక్తిగత ద్వేషం స్వలాభాపేక్షతో ప్రచారం చేసునతన్న నిరాధార ఆరోపణలు అసత్యాలను ఖండిస్తున్నట్లు తెలిఏపారు. అనంతరం ఆలయ ప్రతిష్టను దృష్టిలో పెట్టుకొని తాను కూడా సంబంధిత ఉన్నత అధికారులతో పూర్తిస్థాయి దర్యాప్తు జరపాలని తద్వారా ఆలయ ప్రతిష్ట భక్తుల విశ్వాసాలను దెబ్బతినకుండా చూడవలెనని కోరుతున్నటున్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ శంకర్‌నాయక్, గుంపిడి నాగేశ్వరరావు, భూక్యా మాన్‌సింగ్, లకావత్ గోపినాథ్, పొడుగు రమేష్, ఉండం కుమార్, రాందాస్, రమేష్, హత్తిరామ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా మోకుదెబ్బ పనిచేయాలి....

**కారేపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త :**

బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా మోకుదెబ్బ పనిచేయాలని బహుజన టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అద్యక్షులు సుంకర శ్రీను అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో తాళ్ళూరి చంద్రయ్య గౌబ్కోయిల శ్రీను అధ్యక్షతన గంగమ్మ గుడి ఫంక్షన్ హాల్ నందు గౌడ జనహక్కుల పోరాట సమితి మోకుదెబ్బ మండల సదస్సు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని బహుజన టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీను మాట్లాడుతూ... సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చూపిన మార్గంలో బహుజన రాజ్యం సాధించుకునే లక్ష్యంగా మన గౌడ జనుల పనిచేయాలన్నారు. ఈ కర్తవ్య నిర్వహణలో భాగంగానే ఆదివారం గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబన్న మండల సదస్సు జరుపుకుంటామని అప్కారిపై సర్వ హక్కులు గౌడలకే ఇవ్వాలంటూ మేమెంతో మా కంత వాటా తేల్చాలంటూ గౌడ హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తుందని బహుజన కులాలను సమీకరించి బహుజన రాజ్యం సాధించుకునే లక్ష్యంగా మోకు దెబ్బ పనిచేస్తుందని అన్నారు. బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు పొడకంటి రాంబాబు మాట్లాడుతూ... వందల సంవత్సరాలుగా ఖమ్మం గడ్డ మీద దళిత బహుజన జాతులు ఆత్మగౌరవం లేకుండా



బతుకుతున్నాయని వందల పార్టీలు ఈ దేశంలో పుట్టిన వందల సంవత్సరాల నుంచి బహుజనులు అగ్రకుల జెండాలు మోసిన బహుజనుల బతుకులు మారట్లేదని అందుకనే అగ్రకుల పార్టీలను వీడి బహుజన రాజ్యం సాధించడమే మోకు దెబ్బ ప్రధాన లక్ష్యంగా ఉండాలని వారు కోరారు. గౌడ సంఘాల రాష్ట్ర జేఏసీ చైర్మన్ అమరగాని వెంకన్న గౌడ్ మాట్లాడుతూ... మన హక్కులు సాధించుకునేంతవరకు పట్టుకున్న మోకు దెబ్బ జెండాను విడకూడదని కల్లుగీత వృత్తిని పరిశ్రమగా గుర్తించి గీత కార్పొరేషన్‌కు రూ. 5వేలు కేటాయించాలి. ఏలాంటి షరతులు లేకుండా కల్లుగీత కార్మికులకు సబ్సిడీపై రుణాలు ఇవ్వాలి. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న కల్లుగీత కార్మికులను ఎస్టీలుగా గుర్తించి రెన్యూవల్ చేయాలని జీవో ఉన్నప్పటికి చేయకపోవటాన్ని ఖండిసఉనతన్నాం. తక్షణమే రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. 560జీవోను అమలు పరుస్తూ ప్రతి సొసైటీకి 5ఎకరాల భూమిని పంపిణీ చేయాలని, గ్రామాలలో అక్రమంగా నిర్వహిసునతన్న బెల్టు షాపులను నిషేధించాలని, గీత కార్మిక ప్రమాద భీమాను బేషరతుగా రైతు భీమాలాగా రూ. 10లక్షలకు పెంచి ఏలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని, ఆయా పార్టీలో పని చేస్తున్న గౌడ కులస్తులందరూ పార్టీలకు అతీతంగా జాతి కోసం పనిచేయాలని అన్నారు. మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరరావు మాట్లాడుతూ.... ఖమ్మం జిల్లాలో అతిపెద్ద కులం మన గౌడ జాతి ఎందుకు రాజ్యాధికారానికి దూరమైయ్యామో అర్థం చేసుకొని ఇకనైనా ఈ ఖమ్మం జిల్లా అని బహుజన కులాలతో కలిసి మన రాజ్యాన్ని స్థాపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగనబోయిన లక్ష్మణ్, ధారా వెంకయ్య, తాళ్ళ శ్రీను గౌడ్, గడ్డమీద రామారావు గౌడ్, రమేష్ గౌడ్, పాసిని నాగేశ్వరరావు గౌడ్, తాళ్ళూరు చంద్రకళ, పానుగంటి లక్ష్మి, పోలగాని శ్రీనివవాస్‌రావు, చీమలదారి సత్యగౌడ్, మామిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, కేశగాని రామారావు గౌడ్, పబ్బుల శేషయ్య గౌడ్, పాణిగంటి సత్తిగౌడ్, జలగం వెంకన్న గౌడ్, తాళ్ళూరి కోటయ్య గౌడ్, కేశగాని ఉపేంద్రగౌడ్, గాదె సుబ్బయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 29న డయల్ యువర్ డీఎం

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 27 :**

మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఈనెల 29న డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ శ్యాంసుందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మణుగూరు డిపో పరిధిలోని కరకగూడెం, పినపాక, ఏడూళ్లబయ్యారం, అశ్వాపురం మండలాల గ్రామాల ప్రజలు తమ సలహాలు, సూచలనతో పాటు సమస్యలను ఉదయం 9 గంటల నుండి 12 గంటల మధ్యలో ఫోన్ ద్వారా తెలపవచ్చు అన్నారు. ఫోన్ చేయాల్సిన నెం.9959225963కి డయల్ చేయాలని ఆయన తెలిపారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## మోకుదెబ్బ మండల అధ్యక్షుడిగా పోలగాని

**కారేపల్లి,అక్టోబర్ 27, ప్రభాతవార్త :**



గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ కారేపల్లి మండల అధ్యక్షుడిగా పోలగాని శ్రీనివాసరావు నియమించారు. ఆ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తొడుపునూరి దానయ్య గౌడ్ ఆదేశాల మేరకు ఆదివారం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బండి నాగేశ్వరరావు గౌడ్ చేతుల మీదుగా పోలగాని శ్రీనివాసరావు నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తాను గత కొన్ని సంవత్సరాలుగా గీత కార్మికుల, గౌడ కులస్తుల సమస్యల పరిష్కారానికి పోరాడుతున్నందున తన పోరాట స్ఫూర్తిని జిల్లా కమిటీ గుర్తించి తనను మండల అధ్యక్ష/డిగా నియమించడం పట్ల ఆ సమితి రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తాను పదవిలో ఉండే 3సంవత్సరాల కాలం రాజకీయాలకు అతీతంగా గీత కార్మికుల, గౌడ కులస్తుల అభివృద్ధికి వారి సమస్యల పరిష్కారానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పోలగాని హామీ ఇచ్చారు.

## మాలల ఐక్యవేదిక అడహక్ కమిటీ ఏర్పాటు



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 27 :**

మణుగూరు మండల మాలల ఐక్య వేదిక అడహక్ కమిటీని ఆదివారం స్థానిక పద్మశాలీ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిక చేయడం జరిగింది. ఈ నూతన కమిటీలో బూర్గుల సతీష్, వేర్పుల నరేష్, దాసరి వెంకటేశ్వర్లు, ముల్క నరేష్, నీలం పార్వతి,వేమూరి రవి, దాసరి వెంకన్న, బూర్గుల సంజీవరావు, తోట ప్రసాద్, పోలమూరి రమేష్‌లను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మాలల అభ్యున్నతి, హక్కుల పరిరక్షణ కోసం నితరంతరం పోరాడుతామని మాలలను ఐక్యం చేయడంలో ఈ కమిటీ ముందుంటుందని సభ్యులు తెలిపారు. మాల కులస్థులు భద్రయ్య, శేఖర్, సురేష్, రవికుమార్, శ్రీనివాసరావు, వెంకన్న, వెంకట్, నాగేశ్వర్‌రావు, ఇజ్రాయిల్, నాగేశ్వర్‌రావు, రాజు,వెంకటరత్నం,యేసురత్నం పాల్గొన్నారు.

## పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా కే రాజశేఖర్





**కూసుమంచి, అక్టోబర్27 (ప్రభాతవార్త) :**

పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా కూసుమంచి జిల్లాపరిషత్ పాఠశాలలో ఇంగ్లీష్ బోధిస్తున్న కే. రాజశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం జిల్లా పీఆర్‌టీయూ భవన్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో సభ్యులు రాజశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు వై వెంకటేశ్వర్లు రాజశేఖర్‌కు అభినందనలు తెలిపారు. అసోసి యేట్ అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సు కోసం పాటుపడతానని, తనకు ఈ అవకాశం ఇచ్చిన మండల, జిల్లా శాఖలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జీవీ రమణ, జిల్లా ఉపాధ్యక్షుడు కట్ట శేఖర్, రెబ్బ శీను, రత్నకుమార్, కూసుమంచి మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ ఆంజనేయులు, పీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



తల్లాడ, అక్టోబర్ 27, ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమకారులకు వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమకారుల ఫోరం తల్లాడ మండల అధ్యక్షులు రావుల గోపిగౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన తల్లాడలో ఏర్పాటు చేసిన ఉద్యమకారుల ఫోరంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని, 250 గజాల ప్లాట్‌ను, నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోదుగు ఆశీర్వాదం, మండల అధ్యక్షులు గొల్లమందల పద్మ, మండల ఉపాధ్యక్షులు తేళ్ళపుట్ట వెంకట నారాయణ, కోశాధికారి తేళ్ళపుట్ట లాలయ్య కార్యదర్శి తేళ్ళపుట్ట వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి తేళ్ళపుట్ట వెంకటేశ్వర్లు, ఎక్కిరాల బాబు, తేళ్ళపుట్ట ప్రసన్నకుమార్, గొర్ల జయమ్మ, గొల్లమందల అరుణ, గొర్ల భారతి, గొర్ల రుక్మిణి, ఖమ్మంపాటి రజని, అలవాల మణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదుర్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ





కల్లూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త

మండల శివారులో కొలువు దీరి వున్న పెద్ద చెరువు కట్ట శివాంజనేయస్వామి వారి దేవాలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా, కోలాట నడుమ భక్తి శ్రద్ధలతో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం ఘనంగా జరిగింది. దుర్గా మల్లేశ్వరి స్వామి శాంతి కళ్యాణం వైభవంగా జరిగింది. పోట్రు కృష్ణయ్య ధర్మపత్ని సూరమ్మ కుమారుడు బాలకృష్ణ ధర్మపత్ని ప్రత్యూష కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. బ్రహ్మశ్రీ కంభంపాటి సోమశేఖర అచార్యుల కుమారులు వేదాగమ పండితులు కంభంపాటి అనిల్‌శర్మ పర్యవేక్షణలో, సర్వదేవత ప్రతిష్ఠ ఆచార్యులు, బ్రహ్మశ్రీ రామడుగు విక్రమాచార్యులు ఆధ్వర్య బ్రహ్మత్వంలో వేదాగమపండితులు, విశ్వనాధుని రామాచార్యులు, మోతుకూరి ఫణీంద్ర ఆచార్యులు, సోము నరేష్ శర్మ, రామడుగు సురేంద్ర శర్మ, విన్నకోట విజయకుమారాచార్యులు, రామడుగు రామకృష్ణమా చార్యులు, రామడుగు వీరలవ కుమారాచార్యులు, గణేష్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకకు హాజరై ఆశీర్వదించిన నాయకులు



కల్లూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామపంచాయితీలో ఆదివారం జరిగిన బందెల భాను, సత్య శ్రావణిల నిశ్చితార్థం కార్యక్రమానికి బిజెపి పార్లమెంట్ సభ్యులు తాండ్ర వినోద్‌రావు, కాంగ్రెస్ మండల నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, పెద్దబోయిన నరసింహారావు, కిష్టంశెట్టి ఏడుకొండలు, బందెల రాధాకృష్ణ, కిసాన్, బివి.రామారావు, పసుపులేటి సుబ్బారావు, పెద్దబోయిన వెంకీ, కంచపోగు ఉపేంద్ర తదితరులు హాజరై ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.

## ఉచిత వైద్యశిబిరానికి అనూహ్య స్పందన



పెనుబల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త

పొంగులేటి స్వరాజ్యం రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వియం. బంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. క్యాంప్‌లో వియం. బంజర పరిసర ప్రాంత ప్రజలు సుమారు 425 మంది పాల్గొనగా వారికి ఖమ్మం కిట్స్ హాస్పటల్ వైద్య సిబ్బంది హాజరై ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో ఉచితంగా ఈసీజీ, షుగర్ పరీక్షలు నిర్వహించి, ఉచిత మందుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హాస్పటల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ మేనేజ్‌మెంట్ భీమిరెడ్డి బాబురెడ్డి, చావా శివరామకృష్ణ, వైద్య సిబ్బంది, కిమ్స్ హాస్పటల్ స్టాఫ్, మార్కెటింగ్ మేనేజర్ వెంకటేశ్వరరావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవల సమస్యల పరిష్కారానికి నవంబర్ 4 హైద్రాబాద్ వేదిక

- కమీషన్ పెంచడం, 1బి, పహణీలు పునరుద్ధరణకు ప్రభుత్వం నిర్ణయం

### - కీలకంగా ఖమ్మం జిల్లాభాగస్వామ్యం కావాలి

తల్లాడ, అక్టోబర్ 27, ప్రభాతవార్త





ఎన్నో ఏళ్ళుగా అపరిష్కృతంగా ఉన్న మీ సేవల సమస్యల పరిష్కారానికి నవంబర్ 4 న హైద్రాబాద్‌లోని ఆర్టీసి క్రాస్ రోడ్ వేదిక కానుంది. మీ సేవ ఆవిర్భావ దినోత్సవం రోజే ఇన్నేళ్ళుగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి వేదిక కానుండటంతో అటు మీ సేవ నిర్వాహకులు, ఇటు ఐటి శాఖ అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారనడంలో సందేహం లేదు. సులభంగా, వేగంగా అనే నినాదంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం మీ సేవల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. అప్పట్లో మార్కెట్‌లో ఉన్న నిత్యావసర వస్తువులు విషయానికొస్తే ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న ధరల వ్యత్యాసానికనుగుణంగా ప్రభుత్వాలు అమలుచేస్తున్నాయి తప్పా క్రమేణా పెరిగిన మీ సేవలో స్టేషనరీ, విద్యుత్ బిల్లులు, నెట్ బిల్లులు వాటికి తగినట్లుగా అమలుచేయకపోవడంతో మీ సేవ నిర్వాహకులు సమస్యలెదుర్కొంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు వేల మీ సేవల సెంటర్లు ఉండగా, పరోక్షంగా 20 వేల మందికి ఉపాధి దొరకుతుంది. గత ప్రభుత్వం ధరణి పేరుతో నిత్యం రైతులకు అవసరమయ్యే 1బి, పహణీలను నిర్లక్షింగా రద్దు చేయడంతో అధికారంలో ఉన్న ప్రభుత్వం పునరుద్ధరిస్తామని హామి ఇచ్చి కార్యరూపం దాల్చడం కోసం ఐటి శాఖ అధికారులను సమాయత్తం చేస్తుంది. అందులో భాగంగా మీ సేవ నిర్వాహకుల ఉద్యమాలకు పెట్టిందే పేరుగా ఉన్న తెలంగాణ మీ సేవ ఫెడరేషన్ రథసారథులు బైరా శంకర్, ఎండి. మోహిత్, రాయల ఉదయ్‌కుమార్, ఎర్రోళ్ళ బాలరాజు, కామిశెట్టి శ్రీనివాస్, జాజం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇటీవల కమిటీను రూపొందించి సమస్యల పరిష్కారానికి నవంబర్ 4న హైద్రాబాద్‌లో మీ సేవ నిర్వాహకులతో కనివిని ఎరుగని రీతిలో సమావేశం ఏర్పాటు చేసి దానికి ఐటి మంత్రి డి. శ్రీధర్‌బాబు, ఐటి సెక్రటరీ జయేష్ రంజన్, చైర్‌పర్సన్ మన్నే సతీష్‌కుమార్, ఈఎస్‌డి కమీషనర్ రవికిరణ్, డిప్యూటి డైరెక్టర్ వరలక్ష్మి, విజయభాస్కర్ గౌడ్‌లను ఆహ్వానించారు. అయితే మీ సేవ సమస్యల పరిష్కారంతో పాటు గతంలో ప్రభుత్వం రద్దు చేసిన 1బి, పహణీలతో పాటు కమీషన్ పెంచడం కోసం అధికారులు ఈ వేదిక ద్వారానే హామీ కార్యరూపం దాల్చనుంది. రాష్ట్ర స్థాయి ఆధ్వర్యంలో జరిగే ఈ వేదికలో ఉద్యమాల గుమ్మంగా ఉన్న ఖమ్మం జిల్లా ప్రధాన భూమిక పోషించడం కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లా మీ సేవ నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంలో కీలకంగా మారాలని సిద్ధమవుతున్నారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా పోస్టర్ల ద్వారా కార్యక్రమం విజయవంతం చేయాలని నాయకులు కామిశెట్టి శ్రీనివాసరావు, జాజం శ్రీనివాసరావులు పిలుపునిచ్చారు. కార్యక్రమం విజయవంతంలో ప్రతి ఒక్కరి ఆర్థిక భాగస్వామ్యం ఉండాలని కోరారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## మట్టా దయానంద్ ఆశీర్వాదాలు, నివాళులు



కల్లూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త

మండల పరిధిలోని యజ్ఞనారాయణపురం గ్రామానికి చెందిన కీ.శే. కిలారు చుక్కమ్మ దశదిన కర్మ సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర



నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే కల్లూరు మండలం, విశ్వనాధపురం గ్రామానికి చెందిన రాందాస్ అజయ్‌కుమార్ కుమార్తె అన్నప్రాశన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

పెనుబల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త



మండల పరిధిలోని మండాలపాడు గ్రామానికి చెందిన నస్సక నర్సయ్య మనుమడి వివాహం ఆదివారం సత్తుపల్లి మాధురి ఫంక్షన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులు సాయి కృష్ణ, తేజస్వీలను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి, పెనుబల్లి మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంగుల కములాకర్‌ను పరామర్శించిన జువ్వాడి

కోరుట్ల, ప్రభాతవార్త

మాజీ మంత్రి, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కములాకర్ మాతృమూర్తి ఇటీవల మరణించింది. కరీంనగర్ పట్టణంలోని గంగుల నివాసంలో కములాకర్ మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కములాకర్‌ను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు సోదరుడు జువ్వాడి చంద్రశేఖర్‌రావు ఉన్నారు.

# పీడితవర్గ పక్షపాతి ప్రొఫెసర్ సాయిబాబా..



**కూసుమంచి, అక్టోబర్27 (ప్రభాతవార్త)**

పీడిత వర్గ పక్షపాతి ప్రొఫెసర్ సాయిబాబా అని బహుజన ముక్తిపార్టీ ఖమ్మంజిల్లా అధ్యక్షుడు మట్టి ప్రసాద్ అన్నారు. ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో దళిత బహుజన నాయకుడు కొమ్ము ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సాయిబాబా సంస్మరణ కార్యక్రమానికి మట్టి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబా తన జీవితం మొత్తం పీడిత ప్రజల అభ్యున్నతి కోసం అంకితం చేశారన్నారు. గిరిజన గూడాలు, కోయ, గోండుజాతుల కోసం ఆయన కృషి చేశారన్నారు. అలాంటి వ్యక్తిని మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయన్న నెపంతో 2014లో అన్యాయంగా అరెస్టు చేశారన్నారు. అప్పటినుంచి సుమారు 9సంవత్సరాల పైచిలుకు ఆయనకు అత్యంత కఠినమైన శిక్ష అనుభవించేలా చిత్రహింసలకు గురిచేశారన్నారు. కనీసం సాయిబాబను కన్నతల్లి క్యాన్సర్‌తో బాధపడుతూ మృతి చెందితే కనీసం పెరోల్‌పై కూడా అంత్యక్రియలకు హాజరయ్యేందుకు అనుమతి ఇవ్వలేదని అన్నారు. ప్రతి ఖైదీకి పెరోల్‌పై విడుదలయ్యే అవకాశం ఉన్నా ప్రొఫెసర్ సాయిబాబాకు మాత్రం ఆ అవకాశం కల్పించలేదన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం అత్యంత పాశవికంగా వ్యవహరించిన తీరుపై ఆఖరుకు ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషిగా విడుదలయ్యారు అన్నారు. తన విలువైన జీవితాన్ని జైల్లోనే గడపాల్సి వచ్చిందన్నారు. తాను నూటికి 90శాతం వైకల్యంతో ఉన్నా ఎంతో కష్టపడి చదువుకుని ప్రొఫెసర్ స్థాయికి ఎదిగి ఢిల్లీలో ఇంగ్లీష్ లెక్చరర్‌గా ఉద్యోగం పొందారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. అనంతరం విద్యావేత్త కొండ వెంకన్న మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబా మరణం ప్రజాస్వామిక సమాజానికి తీరని లోటు అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు దళిత, గిరిజన మైనార్టీలు ముందుకు రావాలన్నారు. సాయిబాబా వ్యవహారంలో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా తప్పు పట్టిందన్నారు. ప్రజాస్వామ్యంలో అన్యాయాన్ని ప్రశ్నించడమే నేరమైందని ఆవేదన వ్యక్తం చేశారు. మేధావులను జైల్లో పెట్టడం పాశవిక చర్య అన్నారు. మేధావులను జైళ్లలో ఉంచితే దేశానికే నష్టమని అన్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ అభ్యుదయవాది వరవరరావును సైతం జైల్లో పెట్టడం దారుణమన్నారు. అనంతరం జర్నలిస్టు వెంకట్, గోపి సుందర్, వడ్డ్యా నాగేశ్వరరావు, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు మొక్క వీరనాగులు మాట్లాడారు. కార్యక్రమంలో బహుజన నాయకులు ములుగూరి వెంకటరత్నం,

## బీసీ వర్గాల ప్రయోజనం కోసమే కులగణన



**కూసుమంచి, అక్టోబర్27 (ప్రభాతవార్త) :**

వెనుక బడిన వర్గాలకు ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టడం జరిగిందని బీసీ సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షుడు పోశం నాగార్జున, అప్పారావు, బొకూరి నాగార్జున, నూకల హుస్సేన్, శీలం రామకృష్ణ తెలిపారు. ఆదివారం పాలేరు గ్రామంలో బీసీల సమావేశంలో వారు మాట్లాడారు. నేటి నుంచి రెండునెలలపాటు ప్రభుత్వం నిర్వహించే కులగణనను స్వాగతిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రతి ఇంటికీ వస్తారన్నారు. ఇప్పుడు జరిగే కులగణన మనకు మైలురాయి అన్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం కులగణనపై బీహార్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ లలో విధివిధానాలపై అధ్యయనం చేసిందని అన్నారు. జనాభాలో 56శాతంగా ఉన్న బీసీల జనాభా నిష్పత్తి ప్రకారం అవకాశాలు రానున్నాయని అన్నారు. త్వరలోనే బీసీ సంఘం ఆధ్వర్యంలో గ్రామకమిటీల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాలలో సహకరించాలని కోరారు.

## రక్తదాన శిబిరం విజయవంతం చేయండి : పెండ్ర అంజయ్య

**కూసుమంచి, అక్టోబర్27 (ప్రభాతవార్త) :**



ాలేరు నియోజకవర్గ శాసనసభ్యుడు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా నేడు కూసుమంచి క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య ఆదివారం తెలిపారు. జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి ప్రకటించారన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో ఉదయం 9గంటలకు కూసుమంచి క్యాంపు కార్యాలయానికి చేరుకోవాలని కోరారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మణుగూరు మున్సిపల్ కమిషనర్‌గా యాదగిరి

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 27 :**



మణుగూరు మున్సిపల్ కమిషనర్‌గా బి.యాదగిరిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఇల్లందు మున్సిపల్ కమిషనర్‌గా పని చేస్తున్న బి.యాదగిరి మణుగూరు మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. మణుగూరు మున్సిపల్ కమిషనర్‌గా పని చేస్తున్న ఉమామహేశ్వరరావును జహీరాబాద్ మున్సిపల్ కమిషన్‌గా బదిలీ అయ్యారు.

## సేవారత్న అవార్డు అందుకున్న ఎస్డీ నాసర్ పాషా




**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 27 :**

మణుగూరు ఏరియా సింగరేణి సేవా సభ్యులు, కార్మిక సంఘం నాయకులు ఎస్డీ నాసర్ పాషా ఆదివారం హైద్రాబాద్‌లో బహుజన సాహిత్య అకాడమీ ప్రకటించిన సేవారత్న జాతీయ అవార్డు అందుకున్నారు. ప్రముఖ సినీ, గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణల చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు నాసర్‌పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎం గౌతమ్, కమిటీ సభ్యులు డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్, గౌడు బాదే, వెంకటేశం, ఫణికుమార్, ప్రముఖ కన్నడ అనువాద రచయిత్రి వెంకమ్మ, నల్లా జ్యోతి, కోయిల, జమీలాభేగం, ఉమాయున్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ర్యాలీ

**మణుగూరు:** పట్టణంలో ఆదివారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం స్థాపించి వందవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పథ సంచలన్, విజయదశమి ఉత్సవాన్ని నిర్వహించారు. మణుగూరులోని స్నేహా గార్డెన్ నుండి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## రక్తదాన శిభిరంను విజయవంతం చేయండి

**నేలకొండపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:**



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం ఈ నెల 29వ తేదీననేలకొండపల్లి నందు నిర్వహించనున్న రక్తదాన శిభిరంను విజయవంతం చేయాలని నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ ఆదివారం విలేకరులకు తెలిపారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి తలసేమియా వ్యాధిగ్రస్తులకు ప్రాణదానం చేయాలని ఆయన కోరారు.

## భక్తరామదాసు మందిరంలో చెన్నై భక్తబృందం భజనలు



**నేలకొండపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:**

చెన్నైకు చెందిన శ్రీమాన్ శ్రీనివాసరామానుజం భక్తబృందం ప్రతినిధి వెంకటవర్ధన్ ఆధ్వర్యంలో దాదాపు 50మంది భక్తులు ఆదివారం నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరం నందు శ్రీరామదాసు కీర్తనలు, భజనలు అత్యంత భక్తి పారవశ్యంతో ఆలపించారు. ప్రతి ఏడాది భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీరామదాసు కీర్తనలు, భజనలు చేస్తుంటామని భక్తబృందం ప్రతినిధి వెంకటవర్ధన్ చెప్పారు. దీంట్లో భాగంగానే గత రెండు రోజులుగా భద్రాచలంలో కీర్తనలు, భజనలు చేసిన తర్వాత నేడు భక్తరామదాసు జన్మస్థలమైన నేలకొండపల్లి లోని శ్రీభక్తరామదాసు ధ్యాన మందిరంను సందర్శించి కీర్తనలు, భజనలు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తరామదాసు ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రి రమేష్ పాల్గొన్నారు.

## అంతర్గత రోడ్లు అభివృద్ధి చేయాలి




**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 27 :**

మండలంలో అనేక గ్రామాల్లో అంతర్గత రోడ్లు అభివృద్ధి చేయాలని, విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి కొడిశాల రాములు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలం బోడెపూడి నగర్‌లో నిర్వహించిన సీపీఎం కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు. ముత్యాలమ్మనగర్, బోడెపూడి నగర్, సంతోష్‌నగర్ గ్రామాల్లో అంతర్గత రోడ్లు లేక వీధి లైట్లు, మంచినీటి వసతి లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. అయినప్పటికీ అధికారులు ప్రజాసమస్యలు పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో సత్రపల్లి సాంబశివరావు, కొరివి బసవయ్య, లెనిన్‌బాబు, బొల్లం రాజు, తోట పద్మ, నర్సింహారావు, ఖతీజాభేగం, గౌరి, జ్యోతి, ఫాతిమా, కోటయ్య, భద్రమ్మ, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాద నివారణపై చర్యలు

### - సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి

*ఖమ్మం, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:*



నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పరిధిలో 16 సర్కిళ్ల వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాల నివారణపై ఎప్పటికప్పుడు జాగ్రత్తలను వివరిస్తున్నామని సంస్థ సీఎండీ వరుణ్‌రెడ్డి అన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగడం ఆందోళన కలుగుతుందని, ఇవి ప్రధానంగా భద్రత పట్ల నిర్లక్ష్యం, అవగాహన లోపం వల్ల విద్యుత్ వినియోగదారుల గృహాల్లోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల, నాసిరకం విద్యుత్ పరికాలు వాటం వల్ల, రైతులు స్విచ్‌బోర్డు, మోటార్ స్టార్టర్‌ల దగ్గర భద్రత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల జరుగుతున్నాయన్నారు. ఇందుకు గాను రైతులకు విద్యుత్ ప్రమాదాల జాగ్రత్తలను తెలియపర్చడానికి రైతుల విద్యుత్ సమస్యలను పరష్కరించడానికి విద్యుత్ అధికారుల పొలంబాట కార్యక్రమాన్ని చేపట్టామని, ఈ కార్యక్రమం పూర్తి సత్ఫలితాలను ఇస్తుందని అన్నారు. ఇందులో భాగంగా వదులుగా ఉన్న లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల గద్దెలు, వంగిన పోల్స్‌ను మారుస్తున్నామని చెప్పారు. ట్రాన్స్‌ఫార్మర్లపైన టోల్‌ఫ్రీ నంబర్ 1912 రాయిస్తున్నామన్నారు.

## రూ.19.95 కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### - మేళ తాళాలు, వాయిద్యాలతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

*మధిర అక్టోబర్ 27, ప్రభాతవార్త :*



మధి నియోజకవర్గ ముదిగొండ మండలం చిరుమర్రి, వెంకటాపూర్, ముదిగొండ, యడవల్లి, మాదాపూర్ గ్రామాల్లో ఆదివారం సాయంత్రం 19.95 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన చేశారు. ముదిగొండ మండలం చిరుమర్రి గ్రామంలో ఆరు కోట్ల 75 లక్షల రూపాయలతో చిరుమర్రి నుంచి వెంకటాపురం వరకు ముదిగొండ పోలీస్‌స్టేషన్ సమీపంలో కోటి రూపాయలతో ముదిగొండ నుంచి రాఘవపురం వరకు, వెంకటాపురం గ్రామంలో రూ. 3.40 కోట్లతో వెంకటాపురం నుంచి లక్ష్మీపురం గ్రామం వరకు, యడవెల్లి గ్రామంలో మూడు కోట్ల రూపాయలతో కట్టకూర్ నుంచి యడవల్లి వరకు, మాదాపురం గ్రామంలో రూ.5.80 కోట్లతో మాదాపూర్ నుంచి యడవల్లి వరకు నిర్మించే బీటీ రోడ్డు పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కాంగ్రెస్‌శ్రేణులు అధికారులు ప్రజలు బ్యాండ్ వాయిద్యాలు మేళతాళాలతో స్వాగతం పలికారు. మంగళ హారతులు ఇచ్చి వెల్కమ్ చెప్పారు. దారి పొడవున పూల వర్షం కుమ్మరిస్తూ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా యువత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సెల్ఫీలు దిగడానికి ఎగబడినారు. జై భట్టి....భట్టి విక్రమార్క జిందాబాద్ అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలు హోరెత్తాయి. శంకుస్థాపన కార్యక్రమాల సందర్భంగా ఆయా గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.



# ప్రతి ఒక్కరి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### పలు గ్రామాల్లో బిటి రోడ్ల పనులకు శంకుస్థాపన

### కలకోటలో కల్లుగీత కార్మికులకు కాటమయ్య కవచాల కిట్లు పంపిణీ

### చేప పిల్లల పంపిణీలో అవకతవకలు జరిగితే చర్యలు

### రాష్ట్ర డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క







*బోనకల్, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి సంక్షేమం గురించి ఆలోచిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం బోనకల్ మండలం తూటికుంట్ల నుంచి గోవిందాపురం (ఎల్) గ్రామానికి రూ.3.95 కోట్లతో నిర్మించనున్న బిటిరోడ్డుకు, బ్రాహ్మణపల్లి నుంచి రాపల్లి వరకు రూ. 2.45 కోట్లతో, కలకోట నుంచి నారాయణపురం వరకు రూ.1.50 కోట్లతో, ఆళ్లపాడు నుంచి నారాయణపురం, చిరునోముల నుంచి దబ్బాకులల్లి గ్రామాలకు రూ.రూ.3.50 కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు ఆయా గ్రామాల్లో భట్టి శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా కలకోట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిసి సంక్షేమ శాఖ, ఎక్సైజ్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లను భట్టి పంపిణీ చేశారు. ఆ తర్వాత కలకోట పెద్ద చెరువులో చేపల పెంపకం కోసం ప్రభుత్వం 100 శాతం రాయితీపై ఇచ్చిన చేప పిల్లలను మత్స్య సహకారం సంఘం సొసైటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి భట్టి ప్రసంగించారు. కల్లుగీత కార్మికుల భద్రత, ఆరోగ్యం, క్షేమం అన్నింటిని పరిగణనలోని తీసుకుని కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వం వృత్తిదారుల సమస్యలను పట్టించుకోలేదని, వారికి కావల్సిన సౌకర్యాలను కూడా అందించడంలో విఫలం చెందిందన్నారు. భవిష్యత్‌లో కల్లుగీత కార్మికుల భద్రత కోసం రక్షణ కవచం కిట్లు మెరుగైనవి వస్తే వాటిని కూడా పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు.

**చేపపిల్లల పంపిణీలో అవకతవ కలకు పాల్పడితే చర్యలు తప్పవు :** రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం రాయితీతో ఇస్తున్న చేప పిల్లల పంపిణీలో అవకతవకలు జరిగితే సహించేది లేదని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క హెచ్చరించారు. గత ప్రభుత్వంలో మాదిరిగా చేప పిల్లల పంపిణీ,చేపల పెంపకంపై అవినీతి ఆరోపణలు వస్తే అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. మత్స్య సహకార సంఘాలకు నాణ్యత కలిగిన చేప పిల్లలు పంపిణీ అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

**నూతన వధూవరులకు ఆశీర్వాదం :**బోనకల్ మండలం రావినూతల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు జానీ కుమారుడి వివాహానికి రాష్ట్ర డిప్యూటీ సిఎం మల్లు భట్టి హాజరయ్యారు. నూతన వధూవరులు సద్దాం-రిజ్వానాలకు పుష్పగుచ్చం అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండలాధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని ప్రోత్సహించండి

### - ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలవుదాం

### - ఆరోగ్యంగా ఉన్నవారు రక్తదానం చేయొచ్చు

### - రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు బహుకరణ

### - జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్

*క్రైమ్ ఖమ్మం అక్టోబర్ 27, ప్రభాతవార్త :*





రక్తదానంతో ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలవుదామని పోలీస్ కమీషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల (ఫ్లాగ్ డే) సందర్భంగా సిటీ ఆర్మ్‌డ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని రక్తదానం శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పోలీస్ కమీషనర్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి 2 సెకన్లకు ఎవరికో ఒకరికి రక్తం అవసరం ఉంటుందని మీ రక్తం ఒకేసారి ఒకరికన్నా ఎక్కువ మందికి సహాయప డుతుందని అన్నారు. సకాలంలో రక్తం అందించలేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని అన్నారు.

అమరవీర జవానులను స్మరించుకుంటూ... అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా ఇటువంటి కార్యక్రమాల ద్వారా అన్నిటికంటే గొప్పదానమైన రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడాలని సూచించారు. రక్తదానం ఇవ్వడానికి వాలంటరీగా వచ్చిన పోలీసు బలగాలు, ఆటో డ్రైవర్లు, సామాన్య ప్రజలందరికీ అభినందనలు తెలిపారు. శిబిరంలో పోలీసులతో పాటు స్థానిక యువత 100 మంది పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేయడానికి రావడం ఎంతో అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో భాగంగా ఆన్‌లైన్ వ్యాస రచన పోటీలు, ఆన్‌లైన్ ఓపెన్ హౌజ్, ర్యాలీలు, అమరవీరుల కుటుంబాల సభ్యుల సమస్యలు, సందేహాలు తెలుసుకోవడం మొదలగునవి నిర్వహిస్తున్నామన్నారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్‌కుమార్, అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు, కుమారస్వామి, ఏసీపీలు రమణమూర్తి, శ్రీనివాసులు, మల్లయ్య, నర్సయ్య, సీఐలు రమేష్, ఉదయ్‌కుమార్, బాలకృష్ణ, మోహన్‌బాబు, ఆర్ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, డాక్టర్ జితేందర్, సంకల్ప తలసేమియా స్వచ్ఛంద సంస్థ, ఆటో యూనియన్ పాల్గొన్నారు.